www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.
వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 165 | బుధవారం, మార్చి 06 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## రాష్ట్రాలను లూటీ చేస్తున్న

# కుటుంబ పార్టీలు

- కుటుంబ పాలనకు నేను పూర్తిగా వ్యతిరేకం
- దేశ ప్రజలే నా కుటుంబం - ప్రధాని
- భారత్‌ను మూడో ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతా...
- సంగారెడ్డి సభలో విపక్షాలను ఏకిపారేసిన మోడీ



**సంగారెడ్డి,క్విక్ టుడే :** తెలంగాణ ప్రజలు చూపిస్తున్న ప్రేమ, ఆదరణను వృథా కానివ్వనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మనమంతా కలిసి దేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలన్నారు. ప్రపంచంలో తెలుగు వారి ఖ్యాతి వ్యాప్తిచెందిందని.. ఇది దేశానికి గర్వకారణమని చెప్పుకొచ్చారు. మంగళవారం సంగారెడ్డిలో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం పటేల్‌గూడలో ఏర్పాటు చేసిన సభలో.. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు అంటూ మోదీ తెలుగులో ప్రసంగం మొదలుపెట్టారు. తెలంగాణను రెండింతలు అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఇది మోదీ గ్యారెంటీ.. మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ అని స్పష్టం చేశారు. కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేస్తామని చెప్పామని. చేశామా? లేదా? అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట చేస్తామని చెప్పాం.. చేశామా.. లేదా.. మోదీ ఇచ్చిన గ్యారెంటీ.. నెరవేరిందా? లేదా? అని అన్నారు.ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న దేశంగా భారత్ ఎదుగుతోందని అన్నారు. ఇప్పుడు మీకు మరో గ్యారెంటీ ఇస్తున్నా. కొన్నేండ్లలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్‌ను తీర్చిదిద్దుతా.. మీకు మాటిస్తున్నా. ఇది మోదీ గ్యారెంటీ.. మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ. మోదీని తిట్టడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. అలా ఎందుకు చేస్తున్నారంటే.. వారికి సంబంధించిన వేల కోట్ల అవినీతిని ప్రశ్నించినందుకు తిడుతున్నారు. నేను వ్యక్తిగతంగా ఎవరిపైనా విమర్శలు చేయలేదు.. కుటుంబ పాలనపై ప్రశ్నించినందుకు నన్ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. జమ్ము కశ్మీర్ నుంచి మొదలు తమిళనాడు వరకు కుటుంబ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి.. రాష్ట్రం మాత్రం అధోగతి పాలైంది. కుటుంబ పాలనను మేము వ్యతిరేకిస్తున్నాం. అందుకే మాపై వారు విమర్శలు చేస్తున్నారు. నేను కుటుంబ పాలనపై ప్రశ్నిస్తుంటే.. వారు మాత్రం నాకు కుటుంబం లేదని నాపై విమర్శలు చేస్తున్నారు. కుటుంబ పాలన చేసే వారికి దొంగతనం చేసేందుకు లైసెన్స్ ఇచ్చారా? కబ్జా, అవినీతి చేసేందుకు లైసెన్స్ ఇచ్చారా? ఒక్కో కుటుంబంలో 50 మంది వరకు దోచుకుతింటున్నారు.. ఇది ప్రజాస్వామ్యమా.. మోదీపై మా యుద్ధం కొనసాగిస్తామని చెబుతున్నారు. మోదీకి కుటుంబం లేకపోతే కుటుంబ పార్టీలన్నీ యుద్ధానికి దిగుతాయా? కుటుంబ పార్టీలన్నీ తమ కుటుంబమే ఫస్ట్ అనుకుంటాయి.. కానీ మోదీకి మాత్రం నేషన్ ఫస్ట్. వారికి వారి కుటుంబమే ముఖ్యం.. కానీ నాకు దేశ ప్రజలంతా ముఖ్యం. కుటుంబ పార్టీలు నల్ల ధనాన్ని తెల్ల ధనంగా మార్చుకున్నాయి. కానీ నేను అలా కాకుండా నాకు వచ్చిన గిఫ్టులను దేశ అభివృద్ధి కోసం వేలం వేస్తున్నా.. గంగా మాత సేవ కోసం ఉపయోగిస్తున్నా. నేను మీ సేవకుడిని. నాకు కూడా కుటుంబం ఉంటే.. నాకు వచ్చిన గిఫ్టులను, వేలం ద్వారా వచ్చిన డబ్బులను నేను పట్టుకెళ్లేవాడినేమో.. కుటుంబ పార్టీలకు చెందిన కొందరు నేతలు విదేశీ బ్యాంకుల్లో ఖాతాలు ఓపెన్ చేశారు. వారు తమ కుటుంబం కోసం కోటలు కట్టించుకున్నారు. కానీ మోదీ ఇప్పటి వరకు

మిగతా 4లో...

## గులాబీతోటలో చేరిన

# ఏనుగు

- కలసి పోటీ చేయాలని బీఆర్ఎస్, బీఎస్పీ నిర్ణయం
- కెసిఆర్‌తో బీఎస్పీ అధినేత ప్రవీణ్ కుమార్ చర్చలు
- కలసి ఎన్నికల్లో పోటీకి దిగుతామన్న కెసిఆర్



**హైదరాబాద్,క్విక్ టుడే :** తెలంగాణ రాజకీయాలు కీలక మలుపులు తిరుగుతున్నాయి. భారత రాష్ట్ర సమితి.. బహుజన సమాజ్ పార్టీతో పొత్తులు పెట్టుకోవాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ .. కేసీఆర్ తో సమావేశం అయ్యారు. కలసి పని చేయడంపై చర్చించారు. పొత్తులు పెట్టుకోవాలని నిర్ణయంచుకున్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూలు నుంచి ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీల మధ్య పొత్తు కుదిరింది. మంగళవారం నాడు రాష్ట్ర బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి చర్చించారు. ఈ భేటీలో భాగంగా పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తుపై నిశితంగా చర్చించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ఎన్నికల నేపథ్యంలో ఇందుకు సంబంధించి సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నట్టు ఇరు పార్టీల అధ్యక్షులు ప్రకటించారు. విధి విధానాలు త్వరలో ఖరారు కానున్నాయని ఇరు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో భేటీ ముగిసిన అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. బీఎస్పీతో గౌరవప్రదమైన పొత్తు ఉంటుందని కేసీఆర్ స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బీఎస్పీ హైకమాండ్‌తో మాట్లాడి అనుమతి తీసుకున్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్, బీఎస్పీ కలిపి పని చేయాలని నిర్ణయించామన్నారు.

మిగతా 4లో...

## తన వారెవరూ ఎన్నికల్లో

# పోటీచేయరు



- తమ్ముళ్ల రాజకీయ ప్రవేశ ప్రచారానికి రేవంత్ తెర
- అభివృద్ధి కోసం ఎవరు కలిసినా తప్పులేదు - మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,క్విక్ టుడే :** పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ తమ్ముడు మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించి కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుటుంబంలో ఎవరూ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయరని రేవం త్‌రెడ్డి అన్నారు. తమ వాళ్లెవరూ రాజకీయాల్లోకి రావడం కానీ, పోటీ చేయడం కానీ జరగదన్నారు. ఇదంతా బురదజల్లే ప్రచారంగా కొట్టి పారేశారు. తనను ఇతర పార్టీ ఎమ్మెల్యేలు కలవడంలో ఎలాంటి రాజకీయం లేదని తెలిపారు. సీఎంను ఎమ్మెల్యేలు కలిస్తే ఏదో జరుగుతున్నట్లుగా మాజీ సీఎం కేసీఆర్ చేశారని మండిపడ్డారు. మంగళవారం నాడు సచివాలయంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఎందుకు పడిపోతుందో విమర్శించే వారే చెప్పాలని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాని కేసీఆర్ ప్రతిపక్షనేత ఎలా అవుతారని నిలదీశారు. దేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెద్దన్న అవుతారన్నారు. కేసీఆర్ పాలనలో వందేళ్ల విధ్వంసం చేస్తే..వంద రోజుల్లో తమ ప్రభుత్వం పట్టాలెక్కించే ప్రయత్నం చేస్తుందని అన్నారు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన మిత్రుడేనని.. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటే ఏమి కాదన్నారు. తమ ప్రభుత్వ పరిపాలన రిఫరెండంగా పార్లమెంట్ ఎన్నికలకు వెళ్తామని చెప్పారు. 14కు పైగా ఎంపీ సీట్లు గెలుస్తామని ఆశాభావం

మిగతా 4లో...

## కాళేశ్వరంపై కెసిఆర్‌ను

# బద్నాం చేసే కుట్ర

### బిఆర్ఎస్ సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**రాజన్న సిరిసిల్ల,క్విక్ టుడే :** మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బాధపడవద్దని.. రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించాలని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ విలువ ప్రజలందరికీ తెలిసిం దని చెప్పారు. కాళేశ్వరం దం డగా అంటూ కాంగ్రెస్ నాయకులు పబ్బం గడుపుకునే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వ రంలో రెండు పిల్లర్లు కుంగి పోతే రిపేర్ చేయకుండా కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లుగా

మిగతా 4లో...

## ముగిసిన ప్రధాని మోడీ

# రెండ్రోజుల పర్యటన

### బేగంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం రేవంత్



**హైదరాబాద్,మార్చి5:** తెలంగాణలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన ముగిసింది. సాయంత్రం సంగారెడ్డి నుంచి బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లు వీడ్కోలు పలికారు. ఆపై బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ఒరిస్సాకు ప్రధాని బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో రెండు రోజుల పర్యటనలో

మిగతా 4లో...

## తెలంగాణలో మరో

# 47 మంది డీఎస్పీలు బదిలీ

**హైదరాబాద్,క్విక్ టుడే :** తెలంగాణలో పోలీసుల బదిలీల పర్వం కొనసాగుతోంది. మరో 47 మందిని బదిలీ చేస్తూ.. సోమవారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. అలాగే గత ప్రభుత్వ హయాంలో ఇంటెలిజెన్స్ బ్యూరోలో పనిచేసిన డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావును సస్పెండ్ చేస్తూ.. డీజీపీ రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. కొద్దిరోజుల క్రితమే ఆయన్ను ప్రభుత్వం డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేయగా.. తాజాగా సస్పెండ్ చేయడం గమనార్హం. కాగా.. గతంలో ఆయన ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారన్న ఆరోపణలను ఎదుర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో.. గడిచిన నాలుగేళ్లలో మూడేళ్లపాటు ఒక పార్లమెంట్ పరిధిలో పనిచేసిన వారిని బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలిచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకే

మిగతా 4లో...




## సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు

# ఈసీ సిద్ధం

**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. మార్చి 13న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ అవుతుందని వార్తలు వస్తున్నాయి. లోక్ సభ ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని ఇప్పటికే ఈసీ ప్రకటించింది. 2019లో సార్వత్రిక ఎన్నికలకు మార్చి 10న షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 11 నుంచి మే 19 వరకు ఏడు విడతల్లో పోలింగ్ నిర్వహించారు. మే 23 ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఇప్పుడు ఇంచుమించు ఇదే విధంగా షెడ్యూల్ ఉంటుందని భావిస్తున్నారు.

ప్రధాని మోదీ మార్చి 12 వరకు వివిధ రాష్ట్రాల్లో పర్యటన కొనసాగుతుంది. ఇప్పటికే తెలంగాణ నుంచి ఈ టూర్ కు శ్రీకారం చుట్టారు. మార్చి 4న తెలంగాణ, తమిళనాడులో పర్యటించారు. మార్చి 5న తెలంగాణలోనే పర్యటన చేస్తున్నారు.

## లక్షలాది మంది అర్హులకు

# అన్యాయం

### సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్,క్విక్ టుడే :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశా రు. రాష్ట్రంలో 200 యూనిట్లలోపు విద్యుత్ వాడుకునే వినియోగదా రులకు ఎలాంటి బిల్లు వసూలు చేయవద్దనే ప్రభుత్వ పథకంలో జరుగుతున్న పొరపాటు వల్ల లక్షలాది మంది అర్హులకు



మిగతా 4లో...

# పీర్జాదిగూడలో పేదల ఇండ్లు నేలమట్టం

**- తాసీల్దార్ కార్యాలయం వద్ద బాధితుల ఆందోళన**

**- ఓ కాంగ్రెస్ నాయకుడి నిర్వాకం వల్లే కూల్చివేసినట్లు బాధితుల ఆరోపణ**



**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సాయిప్రియ నగర్ సాలార్‌జంగ్ కంచెలో వేసిన పేదల ఇండ్లను రెవెన్యూ అధికారులు నేలమట్టం చేశారు. మంగళవారం ఉదయం పోలీసు బందోబస్తుతో వచ్చిన అధికారులు సర్వే నెంబర్ 10, 11లోని సీలింగ్ భూమిలో నిర్మించిన కట్టడాలను జేసీబీల సహాయంతో తొలగించారు. ఈ వెంచర్‌లో దాదాపు 350 ఇండ్లు ఉండగా కోర్టు కేసుల్లో ఉన్న నిర్మాణాలు మినహా మిగతా 250 ఇండ్లను పూర్తిగా కూల్చివేశారు. బాధితులు అడ్డకునేందుకు యత్నించగా కాసేపు ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీంతో బాధితులు కోపోద్రిక్తులై రెవెన్యూ అధికారుల తీరును తప్పుబట్టారు. అడిగిన లంచాలు ఇవ్వనందువల్లే తమ ఇండ్లను కూల్చివేస్తారా అంటూ దుయ్యబట్టారు.



**మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద బాధితుల ధర్నా..**

అధికారులు ఇళ్ల నిర్మాణాలను కూల్చివేతను వ్యతిరేకిస్తూ బాధితులు మేడిపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న రోడ్డుపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులకు ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 1, 6 లో ప్రభుత్వ భూములు ఉంటే వాటిని కూల్చకుండా తమ ఇండ్లను కూల్చడమేంటని ప్రశ్నించారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగి అన్యాయంగా తమ ఇండ్లను కూల్చారంటూ ఆరోపించారు. 25 ఏళ్ల క్రితం 1995లో ఈ వెంచర్‌ను చేశారని గుర్తు చేశారు. అప్పుడు చేసిన లేఅవుట్ లో తాము ప్లాట్లను కొనుక్కున్నామని, ఇన్నేండ్ల నుంచి లేని హడావుడి ఇప్పుడేంటని నిలదీశారు. పైసా పైసా కూడబెట్టుకుని ఈ భూములను తెలియక కొన్నామని వాపోయారు. ఎల్ఆర్ఎస్, ఇంటి నెంబర్లు, కరెంట్ బిల్లులు తమ వద్ద ఉన్నాయని, ప్రభుత్వానికి మేము పన్నులు కూడా కడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూములు ప్రభుత్వానివి అయితే రిజిస్ట్రేషన్లు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు.

గత ప్రభుత్వం జారీ చేసిన 118 జీవో ప్రకారం రెగ్యులరైజ్ కోసం రూ. 250 రుసుము దరఖాస్తు కూడా చేసుకున్నామని తెలిపారు. కొంతమంది ఇండ్లు కట్టుకున్నవారిలో ఇంటినెంబర్లు సైతం పొందారని తెలిపారు. ప్రభుత్వ భూములు అయితే మున్సిపల్ శాఖ అధికారులు ఇంటి నెంబర్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో పేదలకు న్యాయం చేస్తామంటూనే మరో వైపు పేదల ఇండ్లు కూల్చివేయడమేంటని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తహసీల్దార్ హసీనా తీరును వ్యతిరేకిస్తూ నినాదాలతో హోరెత్తించారు. ఓ కాంగ్రెస్ నాయకుడి నిర్వాకం వల్లే తమ ఇండ్లను కూలగొట్టారని మండిపడ్డారు. తమ వద్ద నుంచి డబ్బులు డిమాండ్ చేశారని, దానిని కాదన్నందుకే తమపై కక్షసాధింపు చర్యలకు పూనుకున్నట్టు ఆరోపించారు. తక్షణమే తమకు న్యాయం చేయాలని, లేదంటే ఊరుకునేది లేదని బాధితులు హెచ్చరించారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

**- మహిళలకు అండగా భరోసా కేంద్రాలు**

**- నాగోల్ పీఎస్‌ను సందర్శించిన రాచకొండ సీపీ తరుణ్ జోషి ఐపిఎస్**



**హైదరాబాద్, క్విక్ టుడే :**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో పోలీసు స్టేషన్లలో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ ఈ రోజు ఎల్బి నగర్ జోన్ పరిధిలోని నాగోల్ పోలీస్ స్టేషన్,




స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్, సిడిఇడబ్ల్యు భరోసా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో మాట్లాడి నాగోల్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీ ల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని, ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని అధికారులకు సూచించారు. స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించిన కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ, త్వరలోనే కేంద్ర ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉన్నందువల్ల మరింత అప్రమత్తంగా ఉండాలని, అసాంఘిక శక్తుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ ఉండాలని ఆదేశించారు. భరోసా కేంద్రాల ద్వారా మహిళా సంరక్షణకు, మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిల్లల చేతిలో హింసను, నిరాదరణ ఎదుర్కొంటూ పోలీస్ స్టేషన్ కు స్వయంగా రాలేని బాధితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూమ్ 8712662111 నంబర్ కి గానీ, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేకూరుస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.

# ప్రజాపాలన సాఫ్ట్ వేర్ పై క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ

**- విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి**



**హైదరాబాద్, క్విక్ టుడే :**

ప్రతి ఎంపిడిఓ, మున్సిపల్ వార్డు కార్యాలయలలో ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు, ప్రజాపాలన సాఫ్ట్ వేర్ పని తీరు పై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు. అర్హులైన లబ్దిదారుల కు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని ప్రజా పాలన సేవా కేంద్రాల సాఫ్ట్ వేర్ పై జిల్లా కలెక్టర్ లతో రివ్యూ నిర్వహించిన విద్యుత్ శాఖ కార్యదర్శి. ప్రజా పాలన సేవ కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కొరకు అవసరమైన డాక్యుమెంట్లు సేకరించి ప్రజాపాలన సాఫ్ట్ వేర్ లో నమోదు చేయాలని విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుండి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.



గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేటులోని వి సి హాల్ లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య తో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ గృహలక్ష్మి, మహాలక్ష్మి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఆన్లైన్లో తప్పులు లేకుండా సరి చేసి అర్హులకు లబ్ది చేకూర్చాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓల ను ఉన్నందున త్రాగునీరు, షామియానాలు వేసి నీడ ఉండేలా చూడాలన్నారు. బోడుప్పల్, నిజాంపెట్, జవహర్ నగర్ లలో అధిక సంఖ్యలో దరఖాస్తు దారులు ఉంటారని అవసరమైతే 2 లేదా 3కంప్యూటర్లను, ఆపరేటర్లను అందుబాటులో ఉంచాలని, రద్దీగా ఉన్న చోట ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు దగ్గరుండి పరిశీలించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన లో భాగంగా గృహాజ్యోతి, మహాలక్ష్మి పథకాల ఆన్లైన్ ప్రక్రియలో ఏవైనా లోపాలు ఉంటె వాటిని సవరించి అర్హులకు లబ్ది చేకూర్చాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇదివరకే ఏర్పాటు చేసిన ప్రజా పాలనా సేవ కేంద్రాల వద్దనే ఈ ప్రక్రియను కొనసాగించాలన్నారు. ఆన్లైన్ లో అభ్యర్థి ఆధార్ నంబర్, కరెంట్ బిల్ యు ఎస్ సి నెంబర్, గ్యాస్ కనెక్షన్ కస్టమర్ ఐ డి, కన్స్యూమర్ ఐ డి లను క్రాస్ చెక్ చేసి సవరించిన కరెక్షన్ లను రిజిస్టర్ నందు తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. దరఖాస్తు దారులు అధిక సంఖ్యలో ఉన్న చోట ఎండ తీవ్రంగా

# భవ్య, వైష్ణవి మరణాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి

**- ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద బాధిత కుటుంబాల ధర్నా**




**హైదరాబాద్, క్విక్ టుడే :** భువనగిరి హాస్టల్ విద్యార్థులు భవ్య, వైష్ణవి మరణాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని కోరుతూ మంగళవారం ఉదయం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో భవ్య, వైష్ణవి న్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలు ధర్నా నిర్వహించాయి. అయితే.. ధర్నాచౌక్ దగ్గర ధర్నాకు అనుమతి లేదంటూ అరెస్ట్ చేసిన పోలీసులు దోమలగూడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా దోమలగూడ సీఐ దుర్భాషలాడారని బాధిత కుటుంబాలు చెప్పాయి. కన్న బిడ్డలను పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో ఉన్న తమని సీఐ శ్రీనివాస్ రెడ్డి దూషించారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డల హత్యకు కారకులైన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించేంత వరకు తమ న్యాయ పోరాటం ఆగదని అన్నారు. కావాలనే ప్రభుత్వంలోని కొందరు పెద్దలు ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తుంన్నారని భవ్య, వైష్ణవి కుటుంబాలు ఆరోపించాయి. బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు వాసు కె యాదవ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని చెప్పుకుంటున్న ప్రభుత్వం.. పర్మిషన్ కోసం దరఖాస్తు చేసినా ధర్నాకు అనుమతించకపోవడం దుర్మార్గమని అన్నారు. కొందరు ప్రభుత్వ పెద్దల హస్తం ఉండటం వల్లనే... పోలీసులు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని వాసు కె యాదవ్ ఆరోపించారు. భవ్య, వైష్ణవిల మరణాలకు కారణమైన వార్డెన్ శైలజా, ఆటో డ్రైవర్ ఆంజనేయులను అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించేంత వరకు తమ న్యాయ పోరాటం ఆగదని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మహిళా సంఘాలు, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, మిత్ర సంఘాల నాయకులు పాల్గొన్నారు

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు



**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీఅండ్‌టీ కాలనీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మునిరాజ్ కల్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులు, పీఅండ్‌టీ కాలనీ అధ్యక్షులు జక్క సుధాకర్ రెడ్డి తదితరులు కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, నర్సిరెడ్డి, జగన్ రెడ్డి, ప్రభు బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



**మేడ్చల్ కలెక్టరేట్, క్విక్ టుడే :**
ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్ర రెడ్డి ఆదేశించారు. మంగళవారం ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 వ తేదీ నుండి 9 వరకు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మేడ్చల్ లోని మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. నిర్ణీత గడువు లోపు ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాల పనితీరును, రికార్డులను పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ తహసీల్దార్ శైలజ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం



**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ పీ అండ్ టీ కాలనీ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసుల ఆహ్వానం మేరకు రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఈరోజు శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మునిరాజ్ కల్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదలను అందుకొని పూజా కార్యక్రమాలలో పాలు పంచుకోవటం జరిగింది. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పన్నాల శ్రీనివాస్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, జంగాచారి, పవన్ గౌడ్, కవిడె కుమార్, మజర్, నాగరాజు, మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్, ఆలయ కమిటీ సభ్యులు, పీఅండ్‌టీ కాలనీ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి, మోటేలయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.
నయ్యానని, ఈ విషయంలో తన వాణిని గట్టిగా వినిపించానని మోధ్‌వాదియా పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక విషయంలో బీఆర్ఎస్ పార్టీ వేగం పెంచింది. నిన్న నాలుగు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.. తాజాగా మరో అభ్యర్థిని ఖరారు చేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డి పేరును కేసీఆర్ ఫైనల్ చేశారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల నేతలతో కేసీఆర్ సమావేశమై ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. 2019 ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ తరపున మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికైన సంగతి తెలిసిందే.నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఎవరనేది ఇంకా నిర్ణయించలేదని కేసీఆర్ తెలిపారు. ముఖ్యులతో చర్చించి అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తానని కేసీఆర్ స్పష్టం చేశారు.

### గంజాయి వాడకంతో గుండె పోటు, స్ట్రోక్ ముప్పు

**అమెరికా:**గంజాయి తాగడం, తినడం, పీల్చడం ఇలా ఏ రూపంలోనైనా దాన్ని తీసుకుంటే గుండె పోటు, స్ట్రోక్ ముప్పు అధిక౯మని తాజా అధ్యయనం స్పష్టం చేసింది. 4,30,000 మందిపై నిర్వహి ంచిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. అమెరికాలో గంజాయి వాడకాన్ని నిషేధించినా వాషింగ్టన్ డీసీతో పాటు 24 రాష్ట్రాల్లో దీని వాడకం చట్టబద్ధం కావడం గమనార్హం.ఇక గంజాయి వాడటకం గత కొన్నేండ్లుగా పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. భారత్‌లో గంజాయి, చరస్, హాషిష్ వంటి మత్తు పదార్థాల వాడకాన్ని నిషేధించారు. గంజాయి వాడకంతో ము ఖ్యంగా కార్డియోవాస్కులర్ వ్యాధి ముప్పు అధికమవుతుందని అధ్యయన రచయిత, బోస్టన్, మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌లో డేటా అనలిస్ట్ అబ్రా జెఫర్స్ పేర్కొ న్నారు.గంజాయి వాడ కంతో హృద్రోగ సమస్యల ముప్పు పెరుగుతున్న విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# భారత్ మార్కెట్లోకి హ్యుండాయ్ వెన్యూ ఎగ్జిక్యూటివ్ టర్బో.. ఇవీ డిటైల్స్..!

**హైదరాబాద్ :** దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా తన వెన్యూ న్యూ వేరియంట్ 'ఎగ్జిక్యూటివ్ టర్బో' భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.9.99 లక్షలు (ఎక్స్ షోరూమ్)గా నిర్ణయించారు. ఈ కారు మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్‌లో మాత్రమే లభిస్తుంది. దీంతోపాటు అప్ డేటెడ్ హ్యుండాయ్ వెన్యూ ఎస్ (ఓ) టర్బో మోడల్ కారులో మరిన్ని సౌకర్యవంతమైన ఫీచర్లు ఉన్నాయి. ఈ కారు మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ధర రూ.10.75 లక్షలు (ఎక్స్ షోరూమ్), 7-స్పీడ్ డీసీటీ వేరియంట్ రూ.11.86 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది.%హ్యుండాయ్ వెన్యూ ఎగ్జిక్యూటివ్ టర్బో ట్రిమ్ 16-అంగుళాల డ్యుయల్ టోన్ స్టైలేజ్డ్ వీల్స్, గ్రిల్లెపై డార్క్ క్రోమ్, రూఫ్ రెయిల్స్, షార్క్ ఫిన్ ఆంటేనా, టెయిల్ గేట్‌పై ఎగ్జిక్యూటివ్ ఎంబ్లమ్, ఇంటీరియర్‌గా ఫ్రంట్ సెంటర్ ఆర్మ్ రెస్ట్ విత్ స్టోరేజీ, 2-స్టెప్ రేర్ రీసైక్లింగ్ సీట్లు, 60:40 స్ప్లిట్ సీట్లు, ప్రయాణికులందరికీ అడ్జస్టబుల్ హెడ్ రెస్ట్స్ ఉంటాయి.వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో అండ్ ఆపిల్ కార్ ప్లేతోపాటు 8- అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్‌ఫోటైన్‌మెంట్ సిస్టమ్, వాయిస్ రికగ్నిషన్, డ్రైవర్ కోసం టీఎఫ్‌టీతోపాటు డిజిటల్ క్లస్టర్ ఫీచర్లు ఉంటాయి. సేఫ్టీ కోసం 6-ఎయిర్ బ్యాగ్స్, సీట్ బెల్ట్ రిమైండర్లతోపాటు 3-పాయింట్ సీట్ బెల్టులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, వెహికల్ స్టెబిలిటీ మేనేజ్మెంట్, హిల్ అసిస్ట్ కంట్రోల్, ఆటోమేటిక్ హెడ్ ల్యాంప్స్, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్ తదితర ఫీచర్లు ఉంటాయి.హ్యుండాయ్ వెన్యూ ఎగ్జిక్యూటివ్ టర్బో వేరియంట్ 1.0-లీటర్ల త్రీ సిలిండర్ టర్బో చార్జ్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 6000 ఆర్పీఎం వద్ద గరిష్టంగా 118 బీహెచ్పీ విద్యుత్, 1500-4000 ఆర్పీఎం వద్ద 172 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఎగ్జిక్యూటివ్ టర్బో వేరియంట్ 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్?మిషన్ ఆప్షన్‌తో వస్తుంది. ఫ్యుయల్ ఎఫిషియెన్సీ పెంచేందుకు ఐడిల్ స్టార్ట్ లేదా స్టాప్ సిస్టమ్ ఉంటుంది.



హ్యుండాయ్ అప్ డేటెడ్ వెన్యూ ఎస్ (ఓ) టర్బో వేరియంట్ కారు ఎలక్ట్రిక్ సన్ రూఫ్, ప్యాసింజర్ లేదా డ్రైవర్ కోసం మ్యాప్ ల్యాంప్స్, 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 7-స్పీడ్ డ్యుయల్ క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లతో వస్తుంది.

# రికార్డు స్థాయికి బంగారం ధర..!

## తొలిసారిగా రూ.65వేల మార్కును దాటిన పసిడి..!

**హైదరాబాద్ :** దేశంలో బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. తొలిసారిగా తులం రూ.65వేలకు పెరిగింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఈ ఏడాది జూన్‌లో తగ్గించనుందన్న ఊహాగానాల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర భారీగా పెరిగింది. ఈ క్రమంలో దేశీయ మార్కెట్‌లోనూ బంగారం ధర పెరుగుతుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. మంగళవారం బులియన్ మార్కెట్‌లో రూ.800 పెరిగి తులం బంగారం రూ.65వేలకు పెరిగి.. రికార్డు స్థాయికి చేరింది. గత ట్రేడింగ్ సెషన్‌లో బంగారం రూ.64,200 వద్ద ముగిసింది. మరో వైపు వెండి సైతం రూ.900 వరకు పెరిగి కిలోకు రూ.74,900కు ఎగిసింది.దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్‌పై తులానికి రూ.800 పెరిగి రూ.65వేల వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరుందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ (కమోడిటీస్) సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో కామెక్స్‌లో గోల్డ్ స్పాట్ ధర ఔన్స్‌కు 2110 డాలర్లకు చేరింది. గత మూడురోజుల్లోనే ఎంసీఎక్స్‌లో బంగారం ధర రూ.2400 వరకు పెరిగింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన వీపీ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ యూఎస్‌లో పారిశ్రామిక, నిర్మాణ వ్యయం తగ్గడంతో పాటు ద్రవ్యోల్బణంపై ఒత్తిడి తగ్గించడంతో బంగారం ధరలు పెరిగాయన్నారు.అంతే కాకుండా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తలు సైతం బంగారం ధరల పెరుగుదలకు దారితీశాయన్నారు. మరో వైపు మార్కెట్‌లో వెండి ధర ఔన్స్‌కు 23.88 డాలర్లు పెరిగింది. క్రితం సెషన్‌లో వెండి ఔన్స్‌కు 23.09 డాలర్ల వద్ద కొనసాగింది. ఓవర్సీస్ మార్కెట్‌లో డాలర్ స్థిరంగా ఉన్నప్పటికీ.. బంగారం, వెండి ధరలు మెరుగయ్యాయని.. రెండు సానుకూలంగా ట్రేడవుతున్నాయని జేఎం ఫైనాన్షియల్ వైస్ ప్రెసిడెంట్ ప్రణబ్ మెర్ పేర్కొన్నారు. యూఎస్ ఫెడరల్ వడ్డీ రేట్ల తగ్గింపు ఊహాగానాల మధ్య పెట్టుబడిదారులు బంగారంలో పెట్టుబడులను సురక్షితమైనవి భావిస్తున్నారు. ఈ క్రమంలో బంగారానికి డిమాండ్ పెరుగుతుందని తెలిపారు.దేశంలోని వివిధ



నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం రూ.60,150 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.65,620 పలుకుతున్నది. ముంబయిలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.59,450 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.64,850కి చేరింది. ఢిల్లీలో రూ.59,600 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.65వేలకు పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల పుత్తడి రూ.59,450 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.64,850కి చేరింది.

# జింక్ లోపిస్తే శరీరంలో జరిగే మార్పులు ఇవే..!

**హైదరాబాద్ :**మహిళల ఆరోగ్యంలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ పోషకం శరీరానికి తక్కువ మొత్తంలో అవసరమైనా శరీరంలో పలు రసాయన రియాక్షన్స్ చేపట్టేందుకు ఇది కీలకం. రోగ నిరోధక శక్తిని ప్రేరేపించడంలో ప్రభావవంతంగా పనిచేసే జింక్ ప్రతి ఒక్కరి ఆహారంలో ఉండితీరాలి. పురుషులకు రోజూ 11 మిల్లీగ్రాముల జింక్ అవసరం కాగా, మహిళలకు 9 మిల్లీగ్రాములు అవసరమని మ్యాక్స్ హాస్పిటల్, వైశాలి,
ఇంటర్నల్ మెడిసిన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ పీఎన్ చౌధరి చెబుతున్నారు.జింక్ తగినంతగా శరీరంలో ఉంటే రోగనిరోధక వ్యవస్థ బలోపేతమవడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తుంది. ఇక చర్మ ఆరోగ్యానికి, గాయాలు త్వరగా మానడానికి శరీరంలో తగినంతగా జింక్ లెవెల్స్ ఉండాలి. హార్మోన్ల సమతుల్యతకు, సంతానోత్పత్తి సామర్థ్యానికి జింక్ అవసరం.ఇక జింక్ చేపలు, పీతలు వంటి సీ ఫుడ్‌తో పాటు నువ్వులు, అవిసె గింజలు, బాదం, జీడిపప్పు, కిడ్నీ బీన్స్, చిక్ పీస్ వంటి నట్స్, ఓట్స్, చికెన్ వంటి ఆహారంలో అధికంగా లభిస్తుంది. ఇక జింక్ లోపిస్తే ఎముకలు, కండరాల నొప్పులతో పాటు సంతానోత్పత్తి సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.



# మే 10 తర్వాత భారత బలగాలు ఇక్కడ ఉండొద్దు.. మాల్దీవ్స్ అధ్యక్షుడి నోటి దురుసు

**న్యూఢిల్లీ :**ఞభారత్‌తో వివాదాలకు ఆజ్యం పోస్తూ చైనాకు దగ్గరవుతున్న మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ మొయిజ్జు మరోసారి తన నోటి దరుసు ప్రదర్శించారు. న్యూఢిల్లీపై మళ్లీ వ్యతిరేక గళం విని పించారు. మే నెల 10వ తేదీ తర్వాత భారత్‌కు చెందిన మిలిటరీ సిబ్బంది ఒక్కరు కూడా తమ భూభాగంలో ఉండకూడదని ఆర్డర్ వేశారు.ఆఖరికి సివిల్ డ్రెస్సుల్లో కూడా భారత మిలిటరీ సిబ్బంది ఇక్కడ సంచరించడానికి వీల్లేదంటూ మొయిజ్జు నోరు పారేస ౣకున్నారు. సైనిక సహకారంపై చైనాతో కీలక ఒప్పందం కుదుం౯చ్చుకున్న గంటల వ్యవధిలోనే మాల్దీవ్స్ అధ్యక్షుడు తన స్వరానికి పదును పెట్టడం గమనార్హం. కాగా, మొయిజ్జు అధికారంలోకి వచ్చిన తర్వాత మాల్దీవ్స్, భారత్ దేశాల మధ్య దూరం పెరిగింది.ఈ క్రమంలోనే మాల్దీవ్స్‌లోని మూడు వైమానిక స్థావరాల్లో విధులు నిర్వహిస్తున్న భారత బలగాలు వెనక్కి వెళ్లిపోవాలని గతంలోనే మొయిజ్జు ఆదేశించారు. ఒక వైమానిక స్థావరంలోని బలగాలు మార్చి 10లోగా, మిగతా రెండు స్థావరాల్లోని దళాలు మే 10 నాటికి వెనక్కి వెళ్లిపోవాలని



ఆర్డర్ వేశారు. దానిపై ఫిబ్రవరి 2న ఢిల్లీ వేదికగా ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.వెనక్కి తీసుకునే తమ బలగాల స్థానంలో సమర్థులైన సాంకేతిక సిబ్బంది ని నియమిస్తామని అప్పుడు ఢిల్లీ పెట్టిన షరతును మాల్దీవ్స్ అంగీకరించింది. దాంతో గత వారమే భారత సాంకేతిక బృందం ఆ దీవులకు చేరుకుంది. అయితే, దీనిపై మాల్దీవుప్స్‌లోని కొన్ని విపక్ష పార్టీలు కొత్త వాదనను తెరపైకి తెచ్చాయి.సాంకేతిక సిబ్బంది వాస్తవానికి మిలిటరీ అధికారులేనని, పౌర దుస్తుల్లో వారిని పంపిస్తున్నారని అనుమానం వ్యక్తం చేశాయి. దీనిపై తాజాగా ముయిజ్జు స్పందిస్తూ.. 'భారత బలగాల ఉపసంహరణలో మా ప్రభుత్వం విజయం సాధించింది. ఇది చూసి తట్టుకోలేని విపక్షాలు కొత్త ట్విస్ట్‌లు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. అలాంటి అనుమానాలేం పెట్టుకోవద్దు. మే 10 తర్వాత భారత బలగాలు దేశంలో ఉండవు. కనీసం సివిల్ దుస్తుల్లోనూ వారిని ఉండనివ్వం' అని ప్రకటించారు.కాగా, మాల్దీవుల్లోని మూడు వైమానిక స్థావరాల్లో 88 మంది భారత మిలిటరీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీరు స్థానిక ప్రజలకు మానవతా సాయం, అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం తరలింపు వంటి సేవలను అందిస్తున్నారు. అయితే, ఢిల్లీని దూరం పెడుతున్న మొయిజ్జు ఈ సేవల కోసం గతవారం శ్రీలంకతో ఒప్పందం చేసుకున్నారు. భవిష్యత్తులో అన్ని కేటగిరీల నుంచి భారత సిబ్బందిని వెనక్కి పంపించే సూచనలు కన్పిస్తున్నాయి.

# మూడు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర విముఖత

## : మంత్రి కొప్పుల ఈశ్వర్



**మంచిర్యాలటౌన్ :** సాధ్యంకాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంచిర్యాల నియోజక వర్గంలోని దండేపల్లి, లక్షెటిపేట మండలాల్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. అదే విధంగా మంచిర్యాలలోని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు నివాసంలో హాజీపూర్, నస్పూర్,

మంచిర్యాల పట్ట ణాల ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తాచాటాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసమే పుట్టిన ఉద్యమ పార్టీని ప్రజలు గెలిపించుకుంటారని, ఇక్కడి ప్రజల తరపున పార్లమెంటులో గళం విప్పాలంటే కేవలం బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ అయితేనే సాధ్యపడుతుందని చెప్పారు. కార్యకర్తలు, నాయకులు పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని, కాంగ్రెస్ మోసాలను వివరించాలని అన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా పెద్దపల్లి జిల్లాకు పేరుందదని గుర్తు చేశారు.ఈ ప్రాంతంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారం తెలిసిన వ్యక్తి అయితేనే బాగుంటుందని, అధినేత కేసీఆర్ తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో అన్ని ప్రాంతాలు, అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. అన్ని మతాల విశ్వాసా లను, మనోభావాలను కేసీఆర్ ప్రభుత్వం కాపాడిందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు.. నామినేషన్ దాఖలు చేసిన సీఎం నితీశ్ కుమార్



**పాట్నా :** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీహార్ సీఎం నితీశ్ కుమార్ తన నామినేషన్‌ను ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఎన్నికల అధికారికి మంగళవారం సమర్పించారు. ఈ ఏడాది మే తొలి వారంలో నితీశ్ కుమార్ ఎమ్మెల్సీ పదవీ కాలం ముగియనుంది. నితీశ్‌తో పాటు రబ్రీదేవి(ఆర్జేడీ), సయీద్ షానవాజ్ హుస్సేన్(బీజేపీ), సంజయ్ కుమార్ ఝా(జేడీ–యూ), ప్రేమ్ చంద్ర మిశ్రా(కాంగ్రెస్), సంతోష్ కుమార్ సుమన్(హెచ్ఏఎం–ఎస్), మంగళ్ పాండే(బీజేపీ), రామ్ చంద్ర పుర్వే(ఆర్జేడీ), ఖలీద్ అన్వర్(జేడీ–యూ), రామేశ్వర్ మహతో(జేడీ–యూ), సంజయ్ పాశ్వాన్(బీజేపీ) పదవీ కాలం కూడా మే నెలలో ముగియనుంది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. ఈ నెల 11వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ మార్చి 14. మార్చి 21వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరగనుంది. అదే రోజు ఫలితాలను వెల్లడించనున్నారు.ప్రస్తుతం బీహార్ అసెంబ్లీలో ఉన్న బలబలాల ప్రకారం.. ఆరు స్థానాలను ఎన్డీఏ కూటమి కైవసం చేసుకునే అవకాశం ఉం ది. మిగతా ఐదు స్థానాలు మహాఘటబంధన్ గెలిచే అవకాశం ఉంది. జేడీ–యూకు 45 ఎమ్మెల్యేల బలం ఉంది. అంటే ఈ పార్టీకి రెండు స్థానాలు దక్కే అవకాశం ఉంది. ఇందులో ఒకరు సీఎం నితీశ్ కుమార్. మరో స్థానం మైనార్టీ కమ్యూనిటీ నాయకుడికి వెళ్లే అవకాశం ఉంది.

# టికెట్ పెట్టిన చిచ్చు..

## మడకశిర టీడీపీలో తీవ్ర ఉద్రిక్తత!

**హైదరాబాద్ :**వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ ప్రకటించిన తొలి అభ్యర్థుల జాబితా సత్యసాయి జిల్లా మడకశిరలో చిచ్చు రేపిం ది. మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు సునీల్‌కుమార్‌కు టికెట్ ఖరారు చేయడం పట్ల అసమ్మతి చెలరేగింది. దీనిపై మడకశిర టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అతని అనుచరవర్గం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తిప్పేస్వామి వర్గానికే టికెట్ కేటాయించాలని ఆయన వర్గీ యులు మంగళవారం నాడు ఆందోళనకు దిగారు. ఓ కార్యకర్త ఆత్మహత్యకు కూడా యత్నించాడు. చంద్రశేఖర్ అనే కార్యకర్త ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకోబోయాడు. ఇది గమనించిన తోటి కార్యకర్తలు ఆయన్ను అడ్డుకున్నారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.మాజీ ఎమ్మెల్సీ గుం డుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్సే ఈరన్న మధ్య కొంత ˇకాలంగా వర్గపోరు కొనసాగుతోంది. అయితే నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా తనను కాదని ఈరన్న కొడుకు సునీల్ కుమార్‌కు టీడీపీ



అధినేత చంద్రబాబు నాయుడు టికెట్ ఖరారు చేయడంతో వీరి మధ్య విభేదాలు బయటకొచ్చాయి. నిజానికి ఎస్సీ నియోజకవర్గమైన మడకశిరలో తిప్పేస్వామి ప్రభావం ఎక్కువగా ఉంది. తమ వర్గానికి టికెట్ ఇస్తే నియోజకవర్గంలో అభ్యర్థిని గెలిపించుకుని వస్తామని గతంలోనే తిప్పేస్వామి చంద్రబాబుకు విన్నవించారు. కానీ టీడీపీ అధినేత ఈ విషయాన్ని సున్నితంగా తిరస్కరించారు. తనకు అసలే గిట్టని ఈరన్న వర్గానికి టికెట్ కేటాయించారు. దీంతో తిప్పేస్వామి, అతని అనుచరుల్లో అసమ్మతి నెలకొంది. అప్పటికే అసంతప్తితో ఉన్నారంటే.. తన కుమారుడికి మద్దతు తెలపాలని వారం రోజుల కింద తిప్పేస్వామి ఇంటికి ఈరన్న వెళ్లే ప్రయత్నం చేశారు. అయితే తిప్పేస్వామి వర్గీయులు ఈరన్నపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెప్పులు పైకి విసిరేస్తూ గో బ్యాక్ అంటే నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే అసంతప్తితో ఉన్న తిప్పేస్వామి వర్గీయులు ఇవాళ మరోసారి రెచ్చిపోయారు.మంగళవారం తిప్పేస్వామి ఇంటికి వెళ్లి ఆందోళనలకు దిగారు. ఈ క్రమంలోనే తిప్పేస్వామి కూడా స్పందించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి అయిన తనను సంప్రదించకుండానే అభ్యర్థిని ప్రకటించారని తిప్పేస్వామి అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యకర్తలతో మాట్లాడిన తర్వాత తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడించారు. కాగా, మడకశిరలో అసమ్మతి సద్దుమణిగిందని టీడీపీ అభ్యర్థి సునీల్ కుమార్ వెల్లడించడం విశేషం. టికెట్ ఆశించి రాకపోతే బాధ అనేది సహజంగా ఉంటుందని పేర్కొన్నారు.

# మల్టినేషనల్ కంపెనీ మాజీ డైరెక్టర్‌కు టోకరా..!

## రూ.4.80కోట్లు లూటీ చేసిన సైబర్ నేరగాళ్లు..!

**న్యూఢిల్లీ :**దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వస్తున్నాయి. ఎంత అవగాహన కల్పిస్తున్నారు. ఎక్కడో ఒకచోట ఎవరూ ఒకరు సైబర్ నేరగాళ్ల బారినపడుతున్నారు. ఇందులో ప్రము ఖులు, ఉన్నత విద్యావంతులు ఉండడం గమనార్హం. తాజాగా ఓ మల్టినేషనల్ కంపెనీకి చెందిన మాజీ మేనేజింగ్ డైరెక్టర్‌ను సైతం సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. ప్రభుత్వ అధి కారుల పేరు చెప్పిన కేటుగాళ్లు ఏకంగా రూ.4.80కోట్ల మోసానికి పాల్పడ్డారు. ఈ ఘటన ఆర్థిక రాజధాని ముంబయిలో చోటు చేసుకున్నది.మల్టినేషనల్ కంపెనీకి చెందిన మాజీ ఎండీ సాహెబ్‌ను నేరగాళ్లు ఫోన్ చేసి మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడ్డారని.. ఆయనపై చర్యలు తీసుంటారంటూ బెదిరింపులకు గురి చేసి రూ.4.80కోట్లు లూటీ చేశారు. ఈ ఘటనలో థానే క్రైమ్ బ్రాంచ్‌లో కేసు నమోదైంది.



అయితే, సదరు వ్యక్తులు కస్టమ్స్ అధికారులుగా చెప్పుకుంటూ కంపెనీ మాజీ ఎండీకి ఫోన్ చేశారు. తైవాన్ మార్గంలో ఓ ప్రధాన కొరియర్ కంపెనీకి చెందిన కస్టమ్స్ కార్యాలయంలో ఎండీఎంఏ డ్రగ్స్‌తో పాటు గడువు తీరిన పాస్‌పోర్టులు, క్రిడిట్‌కార్డులతో సహా పలు నిషేధిత వస్తువులున్న పార్శిల్స్‌ను అడ్డగించినట్లు సదరు ఫోన్ చేశారు.వ్యవహారం నుంచి బయటపడేందుకు బ్యాంకు ఖాతాల వివరాలు, ఆధార్‌నంబర్ సమాచారం చెప్పాలని లేకపోతే.. డ్రగ్స్ కేసులో ఇరికిస్తామని బెదిరించారు. దాంతో పాటు అరెస్ట్ వారెంట్ సైతం జారీ చేస్తామని హెచ్చరించారు. ఆ తర్వాత వీడియో కాలింగ్ యాప్ డౌన్‌లోడ్ చేయించి డెబిట్‌కార్డు సమాచారాన్ని అడిగారు. ఆ తర్వాత ఎండీ ఖాతా నుంచి ఆయన భార్య పేరు మీదకు రూ.కోటి బదిలీ చేశారు.

ఆ తర్వాత కొద్దిరోజులకు ఖాతా నుంచి రూ.4.80కోట్లు విత్‌డ్రా అయ్యాయని గుర్తించారు.ఆ తర్వాత ఆయన పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## గులాబీతోటలో చేరిన ఏనుగు

సీట్ల సర్దుబాటు, పొత్తు విధివిధానాలతో పాటు మిగతా విషయాలన్ని రేపు, ఎల్లుండి ప్రకటిస్తాం అని కెసిఆర్ తెలిపారు. కొన్ని సీట్లలో వారు, మేం కొన్ని సీట్లలో పోటీ చేస్తాం. నాగర్‌కర్నూల్ నుంచి ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తారా..? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. పెద్దపల్లి నుంచి పోటీ చేయొద్దా..? రాష్ట్ర అధ్యక్షుడు కదా.. వరంగల్ నుంచి కూడా పోటీ చేయొచ్చు. జనరల్ సీట్లలో కూడా పోటీ చేయొచ్చు అని కేసీఆర్ తెలిపారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీతో కలిసి పని చేయాలని నిర్ణయించు కున్నామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో భేటీ తర్వాత కేసీఆర్ ప్రకటించారు. బీఎస్పీ చీఫ్ మాయావతితో మాట్లాడతానని తెలిపారు. పొత్తు విధి విధానాలను త్వరలోనే ఖరారు చేస్తామని బీఎస్పీకి కొన్ని సీట్లను కేటాయిస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీతో తెలంగాణకు ముప్పు ఏర్పడిందని.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రాజ్యాంగానికి ఈ రెండు పార్టీలు తూట్లు పొడుస్తున్నాయన్నారు. వీటి నుంచి తెలంగాణ ను కాపాడుకోవడానికే పొత్తులు పెట్టుకున్నామని.. అన్ని విషయాలు త్వరలోనే తెలియ చేస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండింటినీ దేశంలో కట్టడి చేయాల్సిన అవసరం ఉందని.. మా స్నేహం తెలంగాణను పూర్తిగా మారుస్తుందని ప్రవీణ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాళేశ్వరంపై కెసిఆర్‌ను

సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమపై కోపంతో నేతన్నలకు బతుకమ్మ చీరెలు ఆర్డర్ ఇవ్వడం లేదని అన్నారు. రైతులకు నీళ్లు ఇవ్వకుండా కేసీఆర్ మీద బురద జల్లాలని చూస్తున్నారని విరుచుకుపడ్డారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కరీంగనర్‌కు ఏం చేశారని ప్రశ్నించారు. మతం పేరుతో ఓట్లు అడగడం తప్ప కరీంనగర్‌కు ఆయన ఏం చేయలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలుపెడితే సిరిసిల్లలో ఉన్న మహేందర్ రెడ్డి వరకు అందరూ దగుల్బాజీలు, సన్నాసులు, చేతకాని వెధవలు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంటరీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో మంజూరైన రూ. 14 కోట్ల రోడ్డు రద్దు చేయడం కాదు.. నీకు దమ్ముంటే, చేతనైతే ప్రజల మనసు గెలుచుకోవాలి. దుబ్బాక నుంచి ముస్తాబాద్ వరకు తాను రెండు లేన్ల రోడ్డు మంజూరు చేశాను. నీకు చేతనైతే ఆ రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా మార్చి ప్రజల మనసును గెలుచుకోవాలి. తన మీద కోపంతో సిరిసిల్ల నేతన్నల కొంప పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు రద్దు చేశారు. కేసీఆర్ మీద కోపంతో చిల్లర రాజకీయం కోసం కాళేశ్వరం వేస్ట్ అంటున్నారు. రైతులకు నీళ్లు ఇవ్వొద్దు.. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతో దివాళా, దగుల్బాజీ రాజకీయం చేస్తోంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. కేసులకు, జైళ్లకు భయపడేది లేదు.. ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## లక్షలాది మంది అర్హులకు

అన్యాయం జరుగుతుంది అని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేవలం 200 యూనిట్ల వరకు వినియోగించిన వారికి అధికారులు జీరో బిల్లు ఇస్తున్నారు.. కానీ, ఒక్క యూనిట్ ఎక్కువ వచ్చినా సరే మొత్తం 201 యూనిట్లకు బిల్లు వసూలు చేస్తున్నారు అని పేర్కొన్నారు. యూనిట్ల ధరను వినియోగదారుడు చెల్లించే విధంగా బిల్లింగ్ వ్యవస్థలో మార్పులు చేయాలని హరీశ్‌రావు విన్నవించుకున్నారు.ఇక, తెలంగాణ రాష్ట్రంలో 90 లక్షల మంది తెల్లరేషన్ కార్డులుంటే.. ప్రభుత్వం కేవలం 30 లక్షల మందికి మాత్రమే ఈ పథకాన్ని అమలు చేస్తుందని హరీశ్ రావు అన్నారు. మిగతా 60 లక్షల మందికి తీవ్ర అన్యాయం జరుగుతుంది.. హైదరాబాద్ నగరంలో కూడా 30 లక్షల మంది పేదలుంటే, కేవలం 10 లక్షల మందికే పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. కేవలం మూడో వంతు పేదలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.. రెండు వంతుల పేదలను విస్మరిస్తున్నారు.. ఇది సరైంది కాదు అని ఆయన పేర్కొన్నారు. ఇక ఒక రేషన్ కార్డు కింద ఒక కుటుంబాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారు.. ఒక రేషన్ కార్డులో పేర్లున్న వారు రెండు మూడు కుటుంబాలుగా కూడా విడిపోయి బతుకుతున్నారు అని హరీశ్ రావు వెల్లడించారు.

## తెలంగాణలో మరో

రాష్ట్రంలో పోలీసుల బదిలీల పర్వం జరుగుతోంది. ఇటీవలే ఐపీఎస్, ఐఏఎస్ లను ట్రాన్స్ ఫర్ చేయగా.. తాజాగా మరో 47 మంది డీఎస్పీలకు స్థానచలనం కలిగింది. మరోవైపు యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావుపై సస్పెన్షన్ వేటు పడింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే ఆయన్ను సస్పెండ్ చేస్తూ తెలంగాణ రెవెన్యూశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## ముగిసిన ప్రధాని మోడీ

భాగంగా పలు అభివృద్ధి పనులకు మోదీ శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మంగళవారం ఉదయం సికిం ద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళీ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రూ.7వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మోదీ ప్రసంగించారు.

## రాష్ట్రాలను లూటీ చేస్తున్న కుటుంబ పార్టీలు

తన కోసం ఒక్క ఇల్లును కూడా కట్టించుకోలేదు. కానీ ఇండ్లు లేని పేదల కోసం 4 లక్షల కోట్ల ఇండ్లను నిర్మించాడు. కుటుంబ పార్టీలు భూమి నుంచి ఆకాశం వరకు దేన్నీ వదలకుండా దోచుకున్నారు. కానీ మోదీ మాత్రం భుమి, ఆకాశం మాత్రమే కాకుండా పాతాళం వరకు ప్రతీ ఒక్క అవకాశాన్ని దేశాభివృద్ధి కోసమే చేస్తున్నారు. 140 కోట్ల మంది దేశ ప్రజలు మోదీ కుటుంబ సభ్యులే.. కాంగ్రెస్, ఇండియా కూటమి వాళ్లకు ఇంకా తెలియడం లేదు.. మోడీని దేశమంతా తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నారు. తెలంగాణ ప్రజలంతా నేనే మోదీ కుటుంబమని చెబుతున్నారని ప్రధాని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బిబి పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## తన వారెవరూ ఎన్నికల్లో పోటీచేయరు

వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో పోటీ చేస్తే రాష్ట్ర గౌరవం పెరుగుతుందని చెప్పారు. కాళేశ్వరంపై ఫైనల్‌గా ఎన్డీఎస్ఏ చెప్పిందే రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోజుకు రెండున్నర కోట్ల ఇసుక ఆదాయం పెరిగిందని అన్నారు. జీఎస్టీ రూ.500 కోట్ల ఆదాయం పెరిగిందని చెప్పారు. ఎల్ఆర్ఎస్‌పై అధికారుల నివేదిక వచ్చాక స్పష్టత ఇస్తామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్‌పై ఇంటర్నల్ ఆడిట్ జరుగుతుందని.. రిపోర్టును బట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్యాక్స్ పేయర్స్‌కు రైతు బంధు ఎందుకు.. వ్యవసాయం చేసే వారికే రైతు బంధు కావాలని అన్నారు. రైతుబంధుపై తెలంగాణ అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అన్ని ప్రైవేటు యూనివర్సిటీలపై విచారణ జరుపుతామని చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్ రోజంతా ధర్నా చేయాలన్నారు. ప్రణీత్ రావు వ్యవహారంపై సమగ్ర విచారణ జరుగుతుందని తెలిపారు.జీవో 3 పై కోర్టు ఆదేశాలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు..

**భద్రాద్రి కొత్తగూడెం :** నకిలీ విత్తనాలతో నష్టపోయిన తమకు న్యాయం చేయాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములక లపల్లి మండలం తాళ్లపాయకు చెందిన గిరిజన రైతులు మంగళవారం ములకలపల్లిలోని బాలాజీ ఫెర్టిలైజర్స్ ఎదుట పురుగు మందు డబ్బాలతో బైఠాయించి ఆందోళన నిర్వహి ంచారు.20 మంది రైతులు 40 ఎకరాల్లో యాసంగి వరి సాగు కోసం బాలాజీ ఫెర్టిలైజర్స్‌లో నాగార్జున సీడ్స్ వారి హెచ్ఎంటీ సోనా, ఆర్ఎన్ఆర్ వరి విత్తనాలు కొనుగోలు చేశారు. వీటిని సాగు కోసం వినియోగించగా.. వయసు రాకముందే ఈనిన పొలం అంతా తాలు కంకులు వేసింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..
## 195 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్..!



**న్యూఢిల్లీ** :దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని వ్యతిరేక పవనాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపాయి. సూచీలు గరిష్ఠానికి చేరుకోవడంతో కొనుగోళ్లకు దిగడంతో అస్థిరతకు గుర య్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే ఉదయం సెన్సెక్స్ 73, 767.42 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత ఏ దశలోనూ స్టాక్ మార్కెట్లు కోలుకోలేదు. ఇంట్రాడేలో సెన్సెక్స్ 73,412.25 పాయింట్ల కనిష్ఠానికి పడిపోగా.. అత్యధికంగా 73,872.29 పాయింట్లకు పెరిగింది. చివరకు 195.16 పాయింట్ల నష్టంతో 73,677.13 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 49.30 పాయింట్లు పతనమై.. 22,356.30 వద్ద ముగిసింది.ట్రేడింగ్‌లో దాదాపు 1,080 షేర్లు పురోగమించగా.. 2,232 షేర్లు క్షీణించాయి. మరో 59 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో టాటా మోటార్స్,
భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఆటో, ఎస్‌బీఐ, ఓఎన్‌జీసీ టాప్ గెయినర్లు నిలిచాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ నష్టాల్లో ముగిశాయి. ఆటో ఇండెక్స్ 1.3 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 2.5 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, రియల్టీ ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ సూచీలు ఒక్కొక్కటి చొప్పున క్షీణించాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పతనమైంది.

## రూ.2.6 లక్షల కోట్లకు చేరిన
## బ్యాంక్‌ల క్రెడిట్ కార్డ్ రుణాలు




**న్యూఢిల్లీ** : అన్‌సెక్యూర్డ్ రుణాలపై రిజర్వ్ బ్యాంక్ రిస్క్ వెయిటేజీ పెంచినప్పటికీ, బ్యాంక్‌ల క్రెడిట్ కార్డ్ రుణాలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్నాయి. 2024 జనవరి నెలలో బ్యాంక్‌లు క్రెడిట్ కార్డులపై ఇచ్చిన రుణాలు 31.3 శాతం పెరిగి రూ.2.6 లక్షల కోట్లకు చేరాయి. 2023 డిసెంబర్‌లో ఇవి రూ.2.5 లక్షల కోట్లు ఉన్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకూ క్రెడిట్ కార్డ్ ఎక్స్‌ఫోజరు 26.3 శాతం వృద్ధిచెందింది.అన్‌సెక్యూర్డ్ రిటైల్ రుణాలు బాగా పెరగడం వ్యవస్థాపర రిస్క్‌లకు దారితీస్తుందన్న ఆందోళనల్ని ఆర్బీఐ వ్యక్తం చేస్తూ బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు ఇచ్చే తనఖాలేని వినియోగ రుణాలపై గత ఏడాది నవంబర్‌లో రిస్క్ వెయిట్‌ను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. అంటే వాటిపై ఆర్థిక సంస్థలు అధిక కేటాయింపులు జరపాల్సి ఉంటుంది. దీంతో వ్యక్తిగత రుణాల వృద్ధి డిసెంబర్‌లో 26.6 శాతం ఉండగా, జనవరిలో 23.3 శాతానికి తగ్గింది. కానీ క్రెడిట్ కార్డు రుణాలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయి.

## డిజిటల్ చెల్లింపులు ఇక సులభం..
### ఇంటర్నెట్ బ్యాంకింగ్‌కు ఇంటర్‌ఆపరబుల్
## సిస్టమ్: ఆర్బీఐ




**న్యూఢిల్లీ** : ఇంటర్నెట్ బ్యాంకింగ్ కోసం ఈ ఏడాదిలోనే ఇంటర్‌ఆపరబుల్ సిస్టమ్‌ను ప్రవేశపెడతామని రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ వెల్లడించారు. సోమవారం ఒక సదస్సులో మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా వ్యాపారులకు వినియోగదారులు జరిపే లావాదేవీలు పేమెంట్ అగ్రిగేటర్ల (పీఏ) ప్రాసెస్ అవుతున్నాయని, దీనికోసం బ్యాంక్ వివిధ ఆన్‌లైన్ మర్చెంట్స్ కోసం ప్రతీ పీఏతోనూ ఇంటిగ్రేట్ కావాల్సి వస్తున్నదని దాస్ తెలి పారు.అంటే ఖాతాదారుకు చెందిన బ్యాంక్, ఆయా పీఏతో ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకోవడం అవసరమని, అది లేకపోతే చెల్లింపు వ్యాపారికి చేరదంటూ ప్రస్తుత సిస్టమ్‌లో ఉన్న కష్టనష్టాలను దాస్ వివరించారు. పలు పేమెంట్ అగ్రిగేటర్లతో ప్రతీ బ్యాంకూ ఇంటిగ్రేట్ కావడం కష్టమని, అందువల్ల వినియోగదారుల చెల్లింపులు వ్యాపారులకు అందడంలో జాప్యం జరుగుతుందని, సెటిల్‌మెంట్ రిస్క్‌లు ఏర్పడతాయన్నారు.

## భారత్ వృద్ధి 6.8 శాతం..
### అంచనాల్ని పెంచిన మూడీస్



**న్యూఢిల్లీ** : అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రస్తుత 2024 క్యాలండర్ సంవత్సరానికి భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు అంచనాల్ని 6.8 శాతానికి పెంచింది. గతంలో ప్రకటించిన అంచనా 6.1 శాతంగా ఉన్నది. పటిష్ఠమైన ఆర్థిక గణాంకాలు వెలువ డుతున్నాయని, జీ-20 దేశాల్లోకెల్లా భారత్ వేగవంతమైన వృద్ధిని సాధిస్తుందని మూడీస్ అనుబంధ సంస్థ మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ పేర్కొంది. 2025 సంవత్సరంలో 6.4 శాతం వృద్ధిని ప్రదర్శించవచ్చని అంచనా వేసింది. 2023 క్యాలండర్ సంవత్సరం నాల్గవ త్రైమాసికంలో జీడీపీ 8.4 శాతం వృద్ధిచెందడంతో పూర్తి క్యాలండర్ సంవత్సరంలో ఇది 7.7 శాతానికి చేరింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 8.2 శాతం, జూలై-సెప్టెంబర్ మూడు నెలల కాలంలో 8.1 శాతం చొప్పున వృద్ధిచెందిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం మౌలిక సదుపాయాలకు ఖర్చుచేయడం,

తయారీ రంగం కార్యకలాపాలు మెరుగుకావడంతో 2023లో వృద్ధి జోరందుకుందని మూడీస్ వివరించింది. సెప్టెంబర్-డిసెంబర్‌లో కనపర్చిన వృద్ధివేగం 2024 మార్చి త్రైమాసికంలోకి విస్తరిస్తుందన్న సంకేతాలు కన్పిస్తున్నాయన్నది.విధానాలపై ఎన్నికల ఫలితాల ఎఫెక్ట్‌జీఎస్టీ వసూళ్ల జోరు, ఆటో అమ్మకాల వృద్ధి, రెండంకెల్లో బ్యాంక్ రుణాల పెరుగుదల తదితర అంశాలు పట్టణ వినియోగం, డిమాండ్ చెక్కుచెదరలేదని వెల్లడిస్తున్నాయన్నది. మరోవైపు తయారీ, సేవల రంగాల పీఎంఐల (పర్చేజ్ మేనేజర్స్ ఇండెక్స్‌లు) ఆర్థిక వ్యవస్థ పరుగును సూచిస్తున్నాయని మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీసెస్ నివేదిక పేర్కొంది. ఇండియాతో సహా పలు జీ-20 దేశాలకు 2024 ఎన్నికల సంవత్సరమని, ఈ ఏడాది ఎన్నుకోబడిన నేతల ప్రభావం వచ్చే నాలుగైదేండ్లు దేశీయ, విదేశీ విధానాలపై ఉంటుందని, మారే రాజకీయ భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాలు స్పందిస్తాయని వివరించింది.

# భారత్ మార్కెట్లో బీవైడీ సీల్‌ఈవీ ఆవిష్కరణ..
# 3.8 సెకన్లలో 100 కి.మీ స్పీడ్..!

**న్యూఢిల్లీ** :ప్రముఖ కార్ల తయారీ సంస్థ బీవైడీ ఇండియా తన ఈవీ కారు సీల్ మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. గతేడాది ఆటో ఎక్స్ పోలో డిజైన్ ప్రదర్శించినా ఆవిష్కరణ ఆలస్య మైంది. రెండు బ్యాటరీ ప్యాక్ ఆప్షన్లలో బీవైడీ సీల్ లభిస్తుంది. 61.44 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ గల కారు డైనమిక్ రేంజ్, 82.56 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్‌తో ప్రీమియం రేంజ్, పెర్ఫార్మెన్స్ రేంజ్ వేరియంట్లలో అందుబాటులో ఉంది. రూ.1.25 లక్షల టోకెన్ సొమ్ము చెల్లించి కారు బుక్ చేసుకోవచ్చు.డైనమిక్, ప్రీమియం రేంజ్ వేరియంట్ కార్లు రేర్ వీల్ డ్రైవ్ పవర్ ట్రైన్, పెర్ఫార్మెన్స్ రేంజ్ వేరియంట్ ఆల్ వీల్ డ్రైవ్ పవర్ ట్రైన్ ఆప్షన్లతో వస్తున్నది. మూడు వేరియంట్లూ వేర్వేరు స్థాయి పవర్ ఔట్‌పుట్ వెలువరిస్తాయి. డైనమిక్ రేంజ్ రూ.41 లక్షలు, ప్రీమియం రేంజ్ రూ.45.55 లక్షలు, పెర్ఫార్మెన్స్ రేంజ్ రూ.53 లక్షలు పలుకుతుంది. డైనమిక్ రేంజ్ కారు ఇంజిన్ గరిష్టంగా 201 బీహెచ్పీ విద్యుత్, 310 ఎన్ఎం టార్క్, ప్రీమియం రేంజ్ 308 బీహెచ్పీ విద్యుత్, 360 ఎన్ఎం టార్క్ వెలువరిస్తాయి.డైనమిక్ రేంజ్ సింగిల్ చార్జింగ్‌తో 510 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. 7.5 సెకన్లలో గంటకు 100 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ప్రీమియం రేంజ్ కారు 5.9 సెకన్లలో గంటకు 100 కి.మీ వేగం అందుకుంటుండగా, సింగిల్ చార్జింగ్‌తో 650 కి.మీ దూరం ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉంటుంది. పెర్ఫార్మెన్స్ వేరియంట్ సింగిల్ చార్జింగ్‌తో 580 కి.మీ దూరం ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉండగా, 3.8 సెకన్లలోనే గంటకు 100 కి.మీ వేగంతో దూసుకెళ్తుంది.బీవైడీ సీల్ ఈవీ కారు నాలుగు కలర్స్ -అరోరా వైట్, కాస్మోస్ బ్లాక్, అట్లాంటిస్ గ్రే, ఆర్టిక్ బ్లూ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. త్రీ-స్పోక్ మల్టీ ఫంక్షన్ స్టీరింగ్ వీల్, డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, టచ్‌స్క్రీన్




ఇన్‌ఫోటైన్‌మెంట్ సిస్టమ్, పనోరమిక్ సన్ రూఫ్, 360 డిగ్రీ కెమెరా, వెంటిలేటెడ్ సీట్స్, వైర్ లెస్ చార్జింగ్ ఫెసిలిటీ, లెవెల్ 2 అడాస్ సిస్టమ్ తదితర ఫీచర్లు ఉంటాయి.

# మిడ్ రేంజ్ స్మార్ట్ ఫోన్ లావా బ్లేజ్ కర్వ్ 5జీ ఆవిష్కరణ..

## ఇవీ స్పెషిఫికేషన్స్..!

**న్యూఢిల్లీ** : ప్రముఖ దేశీయ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ లావా ఇంటర్నేషనల్ భారత్ మార్కెట్లోకి తన లావా బ్లేజ్ కర్వ్ 5జీ ఆవిష్కరించింది. రెండు రంగుల ఆప్షన్లతో వస్తున్న లావా బ్లేజ్ కర్వ్ 5జీ ఫోన్ ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 7050 ఎస్వోసీ చిప్‌సెట్ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తోపాటు 6.67-అంగుళాల 3డీ కర్వ్‌డ్ డిస్‌ప్లే, 64-మెగా పిక్సెల్స్ సెన్సర్‌తోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ కలిగి ఉంది. డోల్బీ ఆట్మోస్ పవర్డ్ స్టీరియో స్పీకర్లు, 33 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంది.లావా బ్లేజ్ కర్వ్ 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.17,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.18,999లకు లభిస్తాయి. ఐరన్ గ్లాస్ విరిడియాన్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఈ నెల 11 మధ్యాహ్నం 12 గంటలకు అమెజాన్, లావా ఈ-స్టోర్, ఇతర రిటైల్ ఔట్‌లెట్లలో అందుబాటులో ఉంటుంది.లావా బ్లేజ్ కర్వ్ 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 13 వర్షన్ పై పని చేస్తుంది. ఆండ్రాయిడ్ 14తోపాటు మూడేండ్ల వరకూ త్రైమాసికానికోసారి సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది. 6.67 అంగుళాల ఫుల్ హెచ్డీం (1080ఐ2400 పిక్సెల్స్) 3డీ కర్వ్‌డ్ అమోలెడ్ డిస్ ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటుంది. హెచ్‌డీఆర్, హెచ్‌డీఆర్ 10, హెచ్‌డీఆర్ 10ం, వైడివైన్ ఎల్1లకు మద్దతుగా ఈ డిస్ ప్లే ఉంటుంది. వర్చువల్ ర్యామ్ ఫీచర్ ద్వారా 16 జీబీ వరకూ పెంచుకోవచ్చు.ఎల్ఈడీ ఫ్లాష్‌తో ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ గల లావా బ్లేజ్ కర్వ్ 5జీ ఫోన్‌లో 64-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ విత్ సపోర్ట్ ఫర్ ఎలక్ట్రానిక్



ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఈఐఎస్), 8-మెగా పిక్సెల్ ఆల్ట్రావైడ్ కెమెరా, 2-మెగా పిక్సెల్ మాక్రో సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా విత్ స్క్రీన్ ఫ్లాష్ ఉంటాయి. లావా బ్లేజ్ కర్వ్ 5జీ (%ఖుఝు దీశ్రీఖఓవ జబతీజవ 5+%) ఫోన్ 5జీ, 4జీ, బ్లూటూత్ 5.2, ఎఫ్ఎం రేడియో, వై-ఫై 802.11ఏ/ బీ/ జీ/ ఎన్ / ఏసీ/ ఏఎక్స్, ఓటీజీ, 3.5 ఎంఎం ఆడియో జాక్, యూఎస్బీ టైప్ సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

# మస్క్ ఔట్.. ప్రపంచ కుబేరుడిగా అవతరించిన జెఫ్ బెజోస్

**న్యూఢిల్లీ** : అమెరికన్ టైకూన్, టెస్లా అధినేత, ట్విట్టర్ బాస్ ఎలాన్ మస్క్ మరోసారి ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడి హోదాను కోల్పోయారు. ఆయన స్థానంలో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ప్రపంచ నంబర్ 1 కుబేరుడిగా అవతరించారు.
బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచీ ప్రకారం.. సోమవారం నాడు టెస్లా కంపెనీ షేర్ల విలువ ఏకంగా 7.2 శాతం క్షీణించడంతో మస్క్ సంపద విలువ 197.7 బిలియన్ డాలర్లకు తగ్గింది. దీంతో 200.3 బిలియన్ డాలర్ల సంపదతో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ప్రపంచ సంపన్నుల జాబితా టాప్ ప్లేస్‌లోకి చేరాడు. గత 9 నెలల వ్యవధిలో ప్రపంచ సంపన్నుల జాబితాలో మస్క్ రెండో స్థానానికి పడిపోవడం ఇదే తొలిసారి.ఇక జెఫ్ బెజోస్ 2021 తర్వాత ప్రపంచ నంబర్ 1 స్థానంలో నిలవడం ఇదే తొలిసారి. 2017లో ఆయన తొలిసారి మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌ను అధిగమించి నంబర్ 1 స్థానంలో నిలిచారు. అయితే 2021లో టెస్లా షేర్లు క్రమంగా బలపడటంతో మస్క్ సంపద అమాంతం పెరిగిపోయింది. దీంతో బెజోస్ వెనుకబడ్డారు. తిరిగి మళ్లీ ఇప్పుడే అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. మరోవైపు ఫ్రాన్స్‌కు చెందిన లగ్జరీ వస్తువుల ఉత్పత్తి లూయిస్ విట్టాన్ కంపెనీ ఎల్వీఎంహెచ్ అధినేత బెర్నార్డ్ ఆర్నాల్ట్ 197.5 బిలియన్ డాలర్ల నికర సంపదతో ప్రపంచ సంపన్నుల జాబితాలో మూడో స్థానంలో నిలిచారు.



## మార్కెట్ల రికార్డుల హోరు.. గరిష్ఠ స్థాయికి సూచీలు

**ముంబై** : దేశీయ స్టాక్ మార్కెట్లు రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతున్నాయి. తీవ్ర ఒడిదుడుకుల మధ్య ప్రారంభమైన సూచీలకు ఎనర్జీ బ్యాంకింగ్ షేర్ల మద్దతుతోపాటు ఈ ఏడాదికిగాను భారత్ అంచనాలకుమించి రాణించనున్నట్లు మూడీస్ వెల్లడించడంతో మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. దీంతో ఇరు సూచీలు ఆకాశమే చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఈ ఏడాది మూడో త్రైమాసికంలో భారత్ 8.4 శాతం వృద్ధిని సాధించిన విషయం తెలిసిందే. దీంతో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 66.14 పాయింట్లు అందుకొని చారిత్రక గరిష్ఠ స్థాయి 73,872.29 పాయింట్లకు చేరుకున్నది. ఇంట్రాడేలో సూచీ 183.98 పాయింట్లు ఎగబాకి 74 వేల పాం యింట్ల దిశలో పయనించింది. మరో సూచీ నిఫ్టీ 27.20 పాం యింట్లు అందుకొని ఆల్‌టైం హైకి 22,405.60 పాయింట్లకు చేరుకున్నది.



ఇంట్రాడేలోనూ 22,440.90 పాయింట్లు అందుకున్నది. ఐటీ, ఎఫ్ఎంసీజీ, వాహన రంగ షేర్లను విక్రయించిన మదుపరులు..ఇదే సమయంలో బ్యాంకింగ్, ఎనర్జీ, ఫార్మా రంగ షేర్లను ఎగబడి కొనుగోళ్లు జరపడంతో సూచీలు రికార్డు స్థాయికి చేరుకోవడానికి దోహదపడ్డాయి.గత నాలుగు రోజుల్లో సెన్సెక్స్ 1,567 పాయింట్లు(2.15 శాతం), నిఫ్టీ 454 పాయింట్లు(2 శాతం) ఎగబాకింది.ఎన్‌టీపీసీ 3.50 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. పవర్ గ్రిడ్, రిలయన్స్‌లు ఒక్క శాతానికి పైగా బలప డ్డాయి.యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్ సర్వ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎయిర్‌టెల్, హెచ్‌యూఎల్, మారుతి , బజాజ్ ఫైనాన్స్, కొటక్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా షేర్లు లాభాల్లో ముగిశాయి.కానీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్, టైటాన్, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, విప్రో, నెస్లె, ఎల్‌అండ్‌టీ, ఎస్బీఐ,మోటర్స్ నష్టపోయాయి.

# సిద్ధం సభకు భారీగా తరలిరండి
## : వైసిపి ఇంచార్జ్ దద్దాల



**కనిగిరి :**
ఈనెల 10తేదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మేదరమెట్లలో జరుగే సిద్ధం సభకు నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కనిగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కోరారు.మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాదయాత్రలో ఇచ్చిన హామీలమేరకు అధికారంలోకి వచ్చిన తరువాత కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామన్న తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాగూర్ యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ వల్ల సుబ్రహ్మణ్యం, కటికల వెంకటరత్నం, తాడిపూడి సురేష్ జాలపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, చిలకల నారాయణరెడ్డి, దాదా సోమయ్య, పాణ్యం మురళి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేచిన దద్దాల



**(వెలిగండ్ల :**
మండలంలోని రామగోపాలపురం గ్రామానికి చెందిన బొబ్బ మల్లేశ్వరి పాము కాటికి గురై చికిత్సతరువాత ఆమె వైద్యం ఖర్చుల నిమిత్తం సీయం రిలీఫ్ ఫండ్ 1,40,000 వేల రూపాయల చెక్ ను దద్దాల నారాయణ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఏర్పాటు చేయడం పేదలకు గొప్ప వరమని ఆయన అన్నారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు వైద్యం అందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామన్న తిరుపతిరెడ్డి, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి ,నాగూర్ యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, కటికల వెంకటరత్నం, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, చిలకల నారాయణరెడ్డి, దాదా సోమయ్య, పాణ్యం మురళి వైసీపీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునిటీ ట్యాంకర్ బిల్లుల సమస్యను పరిష్కరించిన తాటిపర్తి



**యర్రగొండపాలెం :** నియోజకవర్గ లో గత కొంత కాలంగా త్రాగు నీటి టాంకర్ బిల్లు లు ఆగిపోవడంతో వైసిపి ఇన్చార్జ్ తాడిపత్రి చంద్రశేఖర్ నీటి ట్యాంకర్ బిల్లులను మంజూరు చేయించారని సయ్యద్ జబీబుల్లా అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు మండల సచివాలయ కన్వీనర్ సయ్యద్ జబిబుల్లా మాట్లాడుతూ కొంతకాలంగా యర్రగొండపాలెం నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న తాగునిటీ ట్యాంకర్ బిల్లుల సమస్యను, నిర్వాహకుల ఇబ్బందులను నియోజకవర్గ సమన్వయకర్త ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.అయితే అయన కృషితో నేడు ప్రభుత్వం ఆ బిల్లులను చెల్లించడం జరిగింది , చెప్పినట్లుగా బిల్లులు చెల్లించిన ప్రభుత్వానికి, సమస్య పరిష్కారం అయ్యేలా కృషిచేసిన చంద్రశేఖర్ నిబద్ధత పై హార్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు అలాగే తనుకూడా తాటిపత్రి చంద్రశేఖర్ కి కృతజ్ఞతలు తెలుపు తున్నారని సయ్యద్ జబివుల్లా తెలిపారు.

# సియం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణి చేసిన దద్దాల

**హనుమంతునిపాడు :**
మండలంలోని వెంగపల్లి గ్రామానికి చెందిన కూడలి కుమారికి లక్షరూపాయల సియం రిలీఫ్ ఫండ్ చెక్కును వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ మంగళవారం కనిగిరిలోని పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలవారికీ ఆరోగ్య శ్రీ వర్తింపచెయ్యడమే కాకుండ ముఖ్యమంత్రి సహాయ నిధి ఏర్పాటు చెయ్యడం పేదలకు వరమన్నారు.కుమారి తన ఆర్థిక మరియు ఆరోగ్య పరిస్థితి గురించి మండల మహిళనాయకులు కస్తాల బేబీకి తెలియజేయ్యడంతో ఆమె మండల మరియు నియోజకవర్గం నాయకులకు కుమారి పరిస్థితి తెలిపారు. అందుకు స్పందించిన నేతలు కుమారికి నేడు లక్షరూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మరియు మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి గాయం బాలరామిరెడ్డి, నందవనం ఎంపీటీసీ నారాయణస్వామి, మార్కెట్ యాడ్ డైరెక్టర్ కాస్తల బాలాజీ, వైసీపీ నాయకులు భవనం కృష్ణారెడ్డి, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాటు: ప్రకాశం జిల్లా ఎస్పీ

**బందోబస్తు సమర్థవంతంగా నిర్వర్తించేందుకు పోలీసు అధికారులు మరియు సిబ్బందికి బ్రీఫింగ్ చేసిన జిల్లా ఎస్పీ**
**బందోబస్తు నిర్వహించే సమయంలో విధులు పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తతో ఉండాలి: జిల్లా ఎస్పీ**



**యర్రగొండపాలెం :**
శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండవ టన్నెల్ నిర్మాణం పూర్తయిన దానిని జాతికి అంకితం చేయుటకు ఈ నెల 06న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి రానున్న నేపథ్యంలో హెలిప్యాడ్, వి. ఐ.పి రూట్ బందోబస్త్, పైలాన్ ప్రదేశం, ఫోటో గ్యాలరీ, టన్నెల్ సొరంగం, సమావేశం ప్రదేశాన్ని, పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి మరియు ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో కలిసి పరిశీలించి భద్రతా ఏర్పాటులపై అధికారులకు పలు సూచనలు తెలియచేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూపోలీసులు అప్రమత్తంగా ఉండి, పకడ్బంది భద్రతతో విధులు నిర్వహించాలన్నారు. బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి సెక్టార్ వారీగా విధులను కేటాయించడం జరిగింది. ప్రతి ఒక్కరు కేటాయించిన స్థలానికి, నిర్దేశించిన సమయానికి విధులకు హాజరయ్యి ఉండాలని, ఈ కార్యక్రమానికి వచ్చే విఐపి, వి వి ఐ పి వాహనాలను కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసింత వరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్, ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని ఎస్పీ తెలిపారు. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అందరూ తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా మెలగాలని, ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటవీ ప్రాంతం కాబట్టి ఎవరైనా అనుమానిత



వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియచేయాలని ప్రజలను కోరారు. అంతేకాకుండా జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి హెలిప్యాడ్ నుండి టన్నెల్ సొరంగం ప్రాంతం వరకు నిర్వహించిన సి.యం కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను పర్యవేక్షించి అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు తెలియ చేశారు.

ముఖ్యమంత్రి గ కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసు బృందాలు, పోలీసు జాగీలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతం కాబట్టి ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియచేయాలని ప్రజలను కోరారు ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. ఈ బందోబస్త్ నిమిత్తం 3 ఎఎస్పీలు,6 డిఎస్పీలు, 26 సిఐలు/ఆర్ఐలు, 62 ఎస్సైలు, 138 ఎఎస్సైలు/హెడ్ కానిస్టేబుళ్ళు, 324 కానిస్టేబుళ్ళు, 53 ఉమన్ కానిస్టేబుళు ళ/హోమ్ గార్డ్స్, 228 మంది హౌంగార్డులు, ఆర్ఎస్ఐ, ఏ ఆర్ ఎస్ ఐ, ఏ ఆర్ హెచ్ సి, ఏ ఆర్ హెచ్ సి ఏఆర్పిసి మొత్తం 885 మంది మరియు 16 స్పెషల్ పార్టీస్ కేటాయించామని పోలీస్ యంత్రాంగం విధులు నిర్వహిస్తూ ఎస్పీ తెలిపారు.

# రోజురోజుకీ టిడిపిలో కొనసాగుతున్న వలసలు



**చంద్రశేఖరపురం:** మండలంలోని ఉప్పలపాడు పంచాయితీ కొండబోయినపల్లికి చెందిన వైసిపి నాయకులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీని వీడి 13 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ముందుగా ఇంచార్జ్ ఉగ్ర నరసింహారెడ్డి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం లభిస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా పార్టీలో చేరిన వారు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారి వివరాలు చల్లగాలి ఏసు పాదం, హనుమంతు, చిన్నక్క, సుశీలమ్మ, గురవమ్మ రామయ్య పుల్లమ్మ నాగయ్య, ప్రశాంత్, ఇజ్రాయేలు, యేసు మరియమ్మ ఇజ్రాయేలు, వారికి సంబంధించిన కుటుంబాలు పార్టీలో చేరడం జరిగింది.

# సృష్టికి మూలం మహిళ, స్త్రీని గౌరవించడం మన బాధ్యత : మున్సిపల్ చైర్మన్





**కనిగిరి :**సృష్టికి మూలం మహిళ అని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పేర్కొన్నారు. మంగళ వారం జాతీయ మహిళా దినోత్సవ ఎా ం ో త ్ ఎా ల ం పురస్కరించుకొని కనిగిరి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మహిళా సాధికారిత సెల్ సహకారంతో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ,మండల న్యాయ సేవాధికార సంస్థ,స్వచ్ఛంద సంస్థ ల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. ఉషారాణి అధ్యక్షతన అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల అవసరాలు, కష్టాలు తెలుసుకొని వాటికి బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆత్మ విమర్శ చేసుకోవాలని, మానసికంగా, ప్రశాంతమైన ఉంటున్నారా లేదా అని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. భర్త, తండ్రి, కొడుకు పాత్రలలో మహిళలను అర్థం చేసుకోవలసింది పురుషులే నని ఆయన పేర్కొన్నారు. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు మహిళలు మానసికంగా పోరాటం చేస్తూనే ఉంటారని, మహిళలను శారీరక, మానసిక హింసలకు గురిచేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. సి డి పి ఓ పి. సరోజిని మాట్లాడుతూ లింగ సమానత్వం, సమాజంలో మహిళల పాత్ర, మహిళలపై వేధింపులు, మహిళలకు సమాన హక్కులు వంటి వాటిపై అవగాహన కల్పించడమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రకటించడంలోని ఉద్దేశమని అన్నారు.డా. జయ కుమారి మాట్లాడుతూ మహిళా సాధికారత, మహిళా అభివృద్ధి పై అవగాహన కలిగించారు.హాజరైన వక్తలు మహిళా హక్కులు,బేటీ బచావో బేటీ పడవో, బాల్య వివాహల నిషేధ చట్టం,పి.సి.పి. ఎన్.డి.టి చట్టం,బాలికల లైగిక వేధింపులు నిరోధక చట్టాలపై అవగాహన కలిగించారు.అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషారాణి,ఇంగ్లిష్ అధ్యాపకులు మహిళా సాధికారత కోఆర్డినేటర్ జయ కుమారి సి డి పి ఓ సరోజిని,ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్లు పార్వతి, పద్మజ,జరినా బేగం, ధనలక్ష్మి, సుమతి,మల్లేశ్వరి లను శాలువ,పూల దండలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ బి సి సి జిల్లా సభ్యులు కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్,పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



**కొరిసపాడు:**
మండలంలో ఈనెల 18వ తేదీన 3 సెంటర్లలో పదో తరగతి పరీక్షలు జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారి పున్నయ్య మంగళవారం మీడియా ప్రకటన ద్వారా తెలియజేశారు. మండల మొత్తం మీద 461 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయినట్లు ఆయన పేర్కొన్నారు. 30 మంది ఇన్విజిలేటర్లు ను నియమించినట్లు ఆయన చెప్పారు. పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు పున్నయ్య తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు మంచినీరు, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్లు వంటి ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. తల్లిదండ్రులు పరీక్షల సమయంలో తమ పిల్లల పట్ల ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పున్నయ్య సూచించారు.

# నేడు మండలంలో రాష్ట్రమంత్రి పర్యటన



**టంగుటూరు**
మండలంలోని పొందూరు గ్రామంలో నూతనంగా నిర్మించబడిన గ్రామ సచివాలయ సముదాయాలను బుధవారం రాష్ట్ర మంత్రి చేతుల మీద ప్రారంభిస్తున్న ట్లు పార్టీ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది కావున ఈ కార్యక్రమాలకు మండలంలో ఉండే ఎంపీపీ, జడ్పీటీసీ, జే సి ఎస్ కన్వీనర్లు, అన్ని గ్రామాల సర్పంచులు,వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా సత్య జన్మదినం







**టంగుటూరు :** టంగుటూరు మండలం కేంద్రం టంగుటూరు బొమ్మల సెంటర వద్ద టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొన్న దామచర్ల సత్య ముందుగా %చీ=% విగ్రహానికి పూలమాలలు వేసి , అంబేద్కర్ , జగజీవన్ రావు , పుల్లే విగ్రహాలకు దండలు వెశారు అనంతరం వైస్సార్సీపీ %ంఎ% సెల్ నాయకులు దాసరి సుబ్బారావు ఇష్టపూర్వకంగా టీడీపీ పార్టీ చేరారు టంగుటూరు శ్రీ అంగళ పరమేశ్వరి తల్లి అమ్మవారి గుడి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్న దామచర్ల సత్య ఈ కార్యక్రమం లో టంగుటూరు మండలం టీడీపీ అధ్యక్షులు కామని విజయ్ కుమార్ , మాజీ %ఎజూజూ% చదలవాడ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు , సర్పంచ్ మద్దిరాల మమత , పట్టణ అధ్యక్షులు కామని నాగ శ్రీను , మాజీ %ఎజ్ఞ్ఎ% సభ్యురాలు మల్లవరపు శ్రీదేవి , తెలుగు యువత నాయకులు అబ్బురి అభిషేక్ , అనిల్ , వంశీ , %ంఎ% సెల్ నాయకులు బ్రాహ్మనందం , జక్కుల శ్రీను తదితర నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్



**సిద్దిపేట** జిల్లా అక్కన్నపేట మండలం లోని పెద్దతండ గ్రామపంచాయతీ లోని నిరుపేద గిరిజన అమ్మాయి గుగులోతు కవిత తల్లిదండ్రులు కోమా కోబాల్ గారి కుమార్తె సిద్దిపేట జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్ గా పదవి బాధ్యతలను స్వీకరించినారు ఈరోజు పెద్దతండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంబాబు నాయక్ భాస్కర్ నాయక్ పెద్ద తండా గ్రామ శాఖ అధ్యక్షులు జోమ్లాల్ నాయక్ నరసింహ నాయక్ తిరుపతి నాయక్ భూక్య కసనా నాయక్ రాజు నాయక్ రవి రమేష్ నరేందర్ రమేష్ వీరన్న నాయక్ పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు అరికట్టాలి



**బూర్గంపహాడ్: మార్చి, 05** భద్రాద్రి మహిళా వెల్ఫేర్ ఫౌండేషన్.సారపాక సమస్త కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఉపాధి హామీ పథకంపై భద్రాద్రి మహిళా వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు మండిపడ్డారు ఈ సందర్భంగా మాట్లాడుతూపేద వారి కోసం రైతు కూలీల కోసం చిన్న సన్నకారు రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కొందరి వలన అభాష్ పాలవుతూ అవుతుందని అవకతవకలు జరుగుతున్నాయని అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తక్షణమే తీసుకోవాలని భద్రాద్రి మహిళా వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు కందులు సుజాత డిమాండ్ చేశారు..ఎన్నో సంవత్సరాలుగా ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ఎంతోమందికి వేతనాలు పడటం లేదు కొంతమందికి ఇంటికాడ ఉన్నవారికి పని చేయని వారికి కూడా వేతనాలు పడుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయని అన్నారు.ప్రతి గ్రామపంచాయతీలో అర్హులైన వారందరికీ జాబ్ కార్డు మంజూరు చేయాలని వేతనాలు సక్రమంగా మంజూరి అయ్యేలాగా చూడాలని ఆకుతో జరక్కుండా చర్యలు ఉన్నతాధికారులు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాలెపు భవాని, కోశాధికారి సెగ్గం సుమతి, సహకార దర్శి పసుపులేటి రాణి, ఉపాధ్యక్షురాలు మొల సుజాత పాల్గొన్నారు.

### చేతి వృత్తులలో అనుభవం కలిగిన వారికి వారి జీవనోపాధి కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి విశ్వ కర్మ పథకం ను సద్వినియోగం చేసుకోవాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి సద్వినియోగం చేసుకోవాలన్నారు



**వరంగల్ సిటీ న్యూస్ మార్చ్ 5** 40 డివిజన్ లోని సి.ఆర్.సి భవన్లో టి.ఎం.సి రమేష్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకు కార్పొరేటర్ మరుపల్ల రవి గారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడినారు డివిజన్ లో ఎంతోమంది చేతి వృత్తులలో అనుభవం కలిగినప్పటికీ నేటి సమాజంలో ఆధునికరమైన పరికరంలు లేక చేతి వృత్తులలో రాణించలేకపోచున్నారన్నారు జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారి సిద్ధార్థ రెడ్డి గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో దరఖాస్తు చేసుకున్న వారికి వివిధ వృత్తులలో నైపుణ్యం కలగడానికి ప్రభుత్వం తరఫున ట్రైనింగ్ ఇస్తూ తగిన పారితోషకం పదిహేను వేల రూపాయల విలువగల పరికరములు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు టిఎంసి రమేష్ మాట్లాడుతూ 18 వివిధ వృత్తుల వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారు ఉంటే మెప్మా ద్వారా పరిశీలనకు రావడం జరుగుతుందని అర్హత కలిగిన వారికి ట్రైనింగ్ ఇస్తూ బ్యాంకుల ద్వారా ఒక లక్ష రూపాయలు రుణం ఇప్పించుటకు తేదీలలో సక్రమంగా రుణములు చెల్లించిన వారికి ఒక్క లక్ష నుండి మూడు లక్షల రూపాయల లోన్లు ఇప్పించడం జరుగుతుందన్నారు ఇట్టి అవగాహన సదస్సులో ఆర్.పిలు చేతి వృత్తుల వారులు హాజరైనారుఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లేని నిరుద్యోగులు చిన్న చిన్న వ్యాపారాలు చేపట్టినట్లయితే బ్యాంకుల ద్వారా ఇప్పించడానికి కృషి చేస్తానని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి గారు అన్నారు ఉర్సు సి ఆర్ సి భవనం వద్ద బాబా ఏర్పాటు చేసుకున్న ఫ్రూట్ స్టాల్ ను కార్పొరేటర్ మరుపల్ల రవి గారు ప్రారంభించినారు ఇట్టి ప్రారంభోత్సవం లో జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారి సిద్ధార్థ రెడ్డి మెప్మా టి.ఎం.సి రమేష్ సి ఓ సునీత నాయకులు మరుపల్ల గౌతం మచ్చ కవిత సమీనా ఆడేపు శ్యామ్ ఆర్.పిలు ఉన్నారు

# ములుగు జిల్లా నోడల్ అధికారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు



**ములుగు న్యూస్** ములుగు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికా రి పుల్లఖండం వెంకటేశ్వర్లు గారి పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం 711 ములు గు జిల్లా అధ్యక్షులు కడారి లక్ష్మయ్య గారి ఆధ్వర్యంలో నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు కొమ్మాల సంధ్య ములుగు జిల్లా గౌరవాధ్యక్షులు ఎండి రఫీ గారు మరియు ములుగు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గునిగంటి సారంగపాణి గారు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ సభ స్థలం మరియు పార్కింగ్ ప్లేస్ ను పర్యవేక్షించిన ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్: మార్చి 05** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం ఈ నెల 11-03-2024 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకోవడానికి విచేయుచున్న సందర్భంగా పినపాక నియోజకవర్గం లోని బూర్గంపాడు మండలం, లక్ష్మీపురం వద్ద భారీ సభ మరియు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించు సందర్భంగా స్థలం ప్రాంగణం మరియు పార్కింగ్ ప్లేస్ ను పర్యవేక్షించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు
ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నూతన బస్ సెల్టర్ కి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్: మార్చి 05**
పినపాక నియోజకవర్గంలోని బూర్గంపాడు మండలం, మోతే గ్రామంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా నూతన బస్ సెల్టర్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

### వరంగల్ తూర్పు నుండి బి.ఆర్.ఎస్ పదిమంది కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి ని మరియు దేవాదాయ శాఖ పరివరణ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ గని కలిసినారు



**హైదరాబాద్ న్యూస్ మార్చి 5** రేపు సీఎం రేవంత్ రెడ్డి తో కాంగ్రెస్ కండువా కప్పబోతున్నారు వరంగల్ బి.ఆర్.ఎస్. కార్పొరేటర్
కాంగ్రెస్ పార్టీలో చెరన్నారు. కార్పొరేటర్లు
12 వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత యాదవ్.
18. వ డివిజన్ కార్పొరేటర్ బాబు.
19. వ డివిజన్ కార్పొరేటర్ స్వర్ణలత భాస్కర్.
21. వ డివిజన్ కార్పొరేటర్ పూర్ ఖాన్.
22. డివిజన్ కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి.
27 డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్.
33. ముష్కమల్ల అరుణ,
38 బైరబోయిన ఉమా దామోదర్,
41 పోషాల పద్మ, స్వామి గౌడ్. మాజీ కార్పొరేటర్స్ మేడిది రజిత మధుసూదన్. నాగపురి కల్పన సంజయ్ బాబు గౌడ్. జాతి రమేష్. రామా బాబురావు. వీరితోపాటు బత్తిని వసుంధర. కేడాల పద్మ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

### అధికారంలోకి వచ్చి వంద రోజులు గడవకుండానే ఇచ్చిన ఒక్కొక్క హామీలు అమలు చేయడంపట్ల హర్షం వ్యక్తం

**-మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ కుమార్**



**మణుగూరు మార్చి 5** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ఎస్సీ కాలనీ నందు గృహజ్యోతి పథకాన్ని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మరియు అశ్వాపురం మండలం ఎంపీపీ ముత్తినేని సుజాత ప్రారంభించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్క హామీని అమలు చేస్తుంది అధికారంలోకి వచ్చిన తర్వాత మొదట మహిళకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షల రూపాయలు 500 కే సిలిండర్ 200 వరకు ఉచిత విద్యుత్ మహిళలకు నెలకు 2500 పథకాన్ని కూడా త్వరలో ప్రవేశపెట్టమన్నారు అయితే ఈ ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు తప్పనిసరి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ 500 గ్యాస్ సిలిండర్ పొందేందుకు రేషన్ కార్డు తప్పనిసరి అయితే గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో చాలామంది కొత్త రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్నారు కొత్త రేషన్ కార్డులు కోసం లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు మీ సేవతో పాటు ప్రజా పాలనలోనూ కొత్త రేషన్ కార్డు కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు కొత్తగా జారీ చేసిన రేషన్ కార్డులకు సంబంధిత మార్గదర్శకాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు సూచించారని తెలియజేశారు

# ఐటీసీ బంగారు భవిష్యత్తు వారి ఆధ్వర్యంలో వాటర్ మేలా కార్యక్రమం...




**బూర్గంపహాడ్: మార్చి, 05**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాక గ్రామంలో ఐటీసీ బంగారు భవిష్యత్తు వారి ఆధ్వర్యంలో వాటర్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు బి. తాతారావు, ఐటీసీ పి స్ పి డి యూనిట్ హెడ్ చంగలరావు, ఐటీసీ బంగారు భవిష్యత్తు ప్రోగ్రా మ్ మేనేజర్ జయప్రకాష్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీనారాయణమ్మ, సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్, మంజునాథ్ మరియు ఇతర ప్రభుత్వ అధికారులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతులు ఈ వాటర్ మేల కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమాన్ని ఐటిసి ఎం ఎస్ కే మేనేజర్ జయప్రకాష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన రైతులకు రైతు సోదరులకు ధన్యవాదాలు తెలుపుతూ వాటర్ మెల యొక్క విశిష్టతను రైతులకు వివరిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. సహాయ వ్యవసాయ సంచాలకులు తాతారావు మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాన్నీ నిర్వహించినందుకు ఐటీసీ బంగారు భవిష్యత్తు వారిని అభినందించడం జరిగింది.

### ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలు హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కూర్సం శ్రీనివాస్



**దమ్మపేట మార్చి 05 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కుర్శాం శ్రీనివాస్ ఈరోజు వర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ తనని అభినందనలు తెలియజేశారు. అయితే 10 సంవత్సరాలలో అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను నట్టేట్లో ముంచిందని ఎదవ చేశారు.మాట తప్పని మడమ తిప్పని అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని మాజీ సర్పంచ్ చెప్పడం జరిగింది.అధికార మదంతో ఉండి ఆరు లక్షల కోట్లు కుప్పగా మార్చిన బీఆర్ఎస్ పార్టీ మన గడలేక పోతుందని అని అన్నారు.
ఏది ఏమైనా ప్రజా పాలన అంటే కాంగ్రెస్ పార్టీది 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఒక్క నిరుద్యోగులు కూడా పట్టించుకోని ప్రభుత్వం ఇంక అధికారం మదంతోనే ఉన్నట్లు దిమా వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలన అంటే ప్రజలను గుర్తించే పాలన ప్రభుత్వ ఉద్యోగులకు కొలువుల జాతర అని నిరుద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దమ్మపేట మండలం బాలరాజు గూడెం మాజీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కూరసం శ్రీనివాస్

# పోరాటయోధుడు బుర్ర కొండయ్య గౌడ్ ఇక లేరు

### జీవితకాలం గీతా పనివారల అభ్యున్నతి కోసం పాటుపడ్డ విప్లవ యోధుడు వృద్ధాప్యంతో కన్నుమూసిన సిపిఐ నేత బుర్ర కొండయ్య గౌడ్




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా:** పేద బీద బలహీన వర్గాల కోసం జీవితాంతం పోరాటం చేసిన సిపిఐ నేత,గౌడ బిడ్డ బుర్ర కొండయ్య గౌడ్(86) సోమవారం తెల్లవారుజామున పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని అయన స్వగృహంలో కన్నుమూశారు.
ఎర్రజెండా అంటే గుర్తుకు వచ్చేది బుర్ర కొండయ్య గౌడ్. ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బుర్ర కొండయ్య గౌడ్ చిన్ననాటి నుండి సిపిఐ పార్టీ కార్యకర్తగా ఉంటూ జిల్లా,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా వివిధ హెూదాల్లో పనిచేశాడు. ఎలిగేడు లో దేశాయ్ భూములను ఎస్సీలకు పంచడంలో అలుపెరగని పోరాటం చేసి విజయం సాధించారు.అప్పటినుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడ భూ పోరాటం జరిగిన బుర్ర కొండయ్య తన మార్కు పోరాటాన్ని చూపించేవారు. గీత కార్మికుల సంక్షేమం కోసం గౌడ జన హక్కుల పోరాట సమితిని స్థాపించి రాష్ట్ర అధ్యక్షుడిగా గీత కార్మికుల సంక్షేమం కోసం పాటుపడ్డాడు. గీత కార్మికుల కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయడం వెనక బుర్ర కొండయ్య గౌడ్ ఎంతగానో కృషి చేసారు, ప్రజా పోరాటాల్లో భాగంగా సుల్తానాబాద్ లో జరిగిన ఒక ఆందోళన కార్యక్రమంలో ఆయన పోలీసు లాఠీ దెబ్బలు తినాల్సి వచ్చింది.ఈ సంఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలం సృష్టించింది. ఇందుర్తి ఎమ్మెల్యే గా పలు పర్యాయాలు పనిచేసిన దేశిని చిన్న మల్లయ్య గౌడ్, నల్గొండ ఎంపీగా సేవలందించిన ధర్మ బిక్షం గౌడ్ సహచరుడిగా సిపిఐ అనుబంధ గీతా పనివారల సంఘంలో క్రియాశీల పాత్ర పోసించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసి గౌడ్ లకు ఎన్నో సంక్షేమ పథకాలు అందేందుకు కృషి చేశారన్నారు. బుర్ర కొండయ్య గౌడ్ పార్టీలో, ప్రజా పోరాటంలో పాలుపంచుకున్నాడని ఎలిగేడు ప్రాంతంలో ఎంతోమంది కార్యకర్తలను తయారుచేసిన మహనీయుడు అని కొనియాడారు .1947లో రజాకర్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేసినప్పటికీ, ప్రభుత్వ పెన్షన్ కోసం ఏనాడు ఆశించలేదు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన ఫలితంగా ఆయన ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవాల్సి వచ్చింది. చాలా గ్రామాల్లో పట్టా భూముల్లో కొందరు తాటి, ఈత చెట్లను గీయ నివ్వకుండా అడ్డుకుంటున్న సందర్భాల్లో కార్మికులకు అండగా నిలిచి వారి ఉపాధి కోసం పాటుపడ్డారు అని అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు గొడిశల రమేష్ గౌడ్ అన్నారు కొండయ్య గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బుర్ర కొండయ్య గౌడ్ కి ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించిన వారిలో సిపిఐ నాయకులు కవ్వంపల్లిస్వామి,తాళ్లపల్లి లక్ష్మణ్,బోయిని అశోక్,
జాగిరి సత్యనారాయణ గౌడ్, పైడిపల్లి రాజు గౌడ్, చంద్రమౌళి, విజయ భాస్కర్,ఉన్నారు ...
బుర్ర కొండయ్య కుమారులుబుర్ర జగదీశ్వర్ గౌడ్, వీరస్వామి గౌడ్, ఆంజనేయులు గౌడ్ లను సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు కలర్ సత్తన్న గౌడ్, యూత్ అధ్యక్షుడు గొడిశల రమేష్ గౌడ్, శంకర్ గౌడ్, నరేష్ గౌడ్, గోప జిల్లా అధ్యక్షుడు, అమర గాని నరసయ్య గౌడ్, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గొపగాని సారయ్య గౌడ్, సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, కమాన్పూర్ మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్ర%శీ% గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు భూషణ వేణి రమేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు వారిని ఓదార్చారు...



# హ్యాపీ బర్త్ డే టు సుమతి..

## మీనాక్షి చౌదరి 'లక్కీ భాస్కర్' లుక్ వైరల్

తెలుగులో వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతోంది హర్యాన్వీ భామ మీనాక్షి చౌదరి బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ బ్యూటీ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్ పోషిస్తున్న 'లక్కీ భాస్కర్'. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి సుమతి పాత్రలో నటిస్తోంది. ఈ భామకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు.

చీరకట్టులో గుమ్మం ముందు కూర్చొని చిరునవ్వులు చిందిస్తున్న మీనాక్షి చౌదరి లుక్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాలో ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ బ్యాంకు ఉద్యోగిగా కనిపించబోతున్నట్టు టాలీవుడ్ సర్కిల్ టాక్. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. మీనాక్షి చౌదరి ప్రస్తుతం విశ్వక్‌సేన్‌తో కలిసి 10లో నటిస్తోంది.

దీంతోపాటు వరుణ్ తేజ్ పాన్ ఇండియా సినిమా మట్కాలో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు విజయ్ నటిస్తోన్న కూడా ఈ భామ ఖాతాలో ఉంది.



# కమల్ హాసన్-దుల్కర్ సల్మాన్

## కాంబోపై షాకింగ్ న్యూస్..!

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటారు కమల్ హాసన్ దుల్కర్ సల్మాన్. ఈ ఇద్దరి కాంబోలో సినిమా వస్తుందంటే క్రేజ్ ఎలా ఉంటుంది. ఇదే విషయాన్ని నిజం చేస్తూ కమల్ హాసన్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటైన 'థగ్ లైఫ్' దుల్కర్ సల్మాన్ తీసుకున్నట్టు ప్రకటించారు మేకర్స్. సిల్వర్ స్క్రీన్‌పై దుల్కర్, కమల్ కాంబోను ఎంజాయ్ చేయొచ్చని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న అభిమానులను నిరాశ కలిగించే వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ ప్రాజెక్టులో దుల్కర్ సల్మాన్ నటించడం లేదు. మణిరత్నం దర్శకత్వంలో 234 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం నుంచి దుల్కర్ సల్మాన్ తప్పుకున్నట్టు అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ప్రస్తుతం లక్కీ భాస్కర్, సూర్య 43, సినిమాలతో బిజీగా ఉన్నాడు సూర్య. డేట్స్ సర్దుబాటు కాని కారణంగా కమల్‌హాసన్ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. థగ్ లైఫ్‌లో ఐశ్వర్యలక్ష్మి, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, , త్రిష, జయం రవి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ అండ్ టీంతో డిజైన్ చేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. థగ్ లైఫ్ చిత్రాన్ని కమల్ హాసన్-ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.



# ఓటీటీలోకి వచ్చేసిన 12 ఫెయిల్ తెలుగు వర్షన్..

## స్ట్రీమింగ్ ఎందులో అంటే?

విధు వినోద్ చోప్రా దర్శకత్వంలో విక్రాంత్ మస్సే ప్రధానపాత్రలో నటించిన చిత్రం '12 ఫెయిల్'. గతేడాది అక్టోబర్ 7న చిన్న సినిమాగా విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని అందుకున్నది. విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సినిమా హిందీ వర్షన్ ఇప్పటికే ఓటీటీలోకి వచ్చేసింది. అయితే తెలుగులో చూద్దామనుకున్న వారి ఎదురుచూపులుకు నేటితో తెరపడింది. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా



తెలుగు, తమిళ్ వర్షన్‌లో కూడా అందుబాటులోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ం హాట్‌స్టార్‌లో మంగళ వారం ఉదయం నుంచి తెలుగులో ప్రసారమవుతుతున్నది. మనోజ్ కుమార్ అనే వ్యక్తి జీవితం ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా నుంచి ఎందరో యువకులు ప్రేరణ చెందారు. 12వ తరగతి ఫెయిల్ అయిన యువకుడు.. ఐపీఎస్ ఎలా అయ్యాడనే ఆసక్తికర కథతో దీనిని తీర్చిదిద్దారు. ఈ చిత్రం ఆస్కార్ బరిలో నిలిచేందుకు కూడా పోటీపడనుంది. ప్రపంచవ్యాప్తంగా టాప్ 50లో ఉన్న ఏకైక ఇండియన్ సినిమాగా ఇది రికార్డ్‌కెక్కింది. హాలీవుడ్ చిత్రాలను వెనక్కినెట్టి 9.2 రేటింగ్ సాధించింది.

# అంబానీ బాష్‌లో ఇడ్లీ వడ అంటూ రామ్ చరణ్‌ని అగౌరవపరిచిన షారుఖ్..



## నెట్టింట నెటిజన్ల ఆగ్రహం

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ ప్రీ వెడ్డింగ్ వేడుకలు గుజరాత్ రాష్ట్రం జామ్‌నగర్‌లో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ ముందస్తు వివాహ వేడుకలకు బాలీవుడ్ తారాగణం అంతా కదిలి వెళ్లింది. టాలీవుడ్ నుంచి రామ్ చరణ్ దంపతులు కూడా హాజరయ్యారు. టాప్ క్రికెటర్లు, ప్రపంచ కుబేరులు సైతం ఈ వేడుకల్లో మెరిశారు. అయితే ఈ వేడుకల్లో టాలీవుడ్ స్టార్ రామ్ చరణ్ అవమానం జరిగిందంట. ఈ మేరకు ఉపాసన మేకప్ ఆర్టిస్ట్ జెబా హసన్ ఆరోపించారు. జామ్‌నగర్‌లో మూడు రోజుల పాటు జరిగిన అనంత్ అంబానీ- రాధికా మర్చంట్ ముందస్తు వివాహ వేడుకలకు చరణ్ తన భార్య ఉపాసనతో కలిసి వెళ్లిన విషయం తెలిసిందే. వేడుకల సందర్భంగా వేదికపై షారుఖ్ ఖాన్ , సల్మాన్ ఖాన్, ఆమిర్ ఖాన్ లు డ్యాన్స్ చేశారు. ఈ సందర్భంగా చరణ్ ను షారుఖ్ వేదికపైకి పిలిచారట. ఆ సమయంలో 'ఇడ్లీ వడ' అని సంబోధిస్తూ చరణ్‌ని అగౌరవ పరిచారంటూ ఆమె ఆరోపించారు. షారుఖ్ అలా పిలవడం తనకు నచ్చలేదని అన్నారు. దీంతో ఈవెంట్ నుంచి బయటకు వెళ్లిపోయినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోను కూడా జెబా హసన్ ఇన్‌స్టాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు, చరణ్ అభిమానులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే షారుఖ్.. రామ్‌చరణ్‌ని అవమానించలేదంటూ పలువురు నెటిజన్లు అంటున్నారు. షారుఖ్ తన మూవీలోని డైలాగ్‌ని చెప్పాడంటూ షారుఖ్ అభిమానులు క్లారిటీ ఇచ్చారు. ఈ బాలీవుడ్ బాద్‌షా నటించిన 'వన్ 2 కా 4' మూవీలో షారుఖ్ ఒక డైలాగ్ అని అభిమానులు వీడియోతో క్లారిటీ ఇచ్చారు. ఆ డైలాగ్‌లో సౌత్‌లో ఫేమస్ అయిన వాటి గురించి షారుఖ్ మాట్లాడుతూ.. ఇడ్లీ, వడ, రజినీకాంత్, వెంకటేష్, నాగార్జున అంటూ సంబోధిస్తారు. ఆ డైలాగ్ నే అంబానీ ఈవెంట్ లో చరణ్‌ని పిలిచేటప్పుడు షారుఖ్ ఉపయోగించారు. రజిని పేరు స్థానంలో రామ్ చరణ్ పేరుని పెట్టి షారుఖ్ ఆ డైలాగ్ చెప్పారు.

# విశ్వంభరలో చిరంజీవితో ఢీకొట్టే విలన్ ఎవరో తెలుసా..?



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభర . బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఈషా చావ్లా, హుషారు ఫేం రమ్య ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశ్వంభర టైటిల్ లుక్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన విషయం తెలిసిందే. ఇంతకీ ఈ చిత్రంలో విలన్‌గా ఎవరు కనిపించబోతున్నారో తెలుసు కునేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. తాజాగా దీనికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. విలక్షణ డైలాగ్ డెలివరీతో తన కంటూ ప్రత్యేక ఇమేజ్ సంపాదించుకున్న పాపులర్ యాక్టర్ రావురమేశ్ ఇందులో విలన్‌గా కనిపించబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడం ఒకటే తరువాయి అని తెలుస్తోంది. తాజా అప్‌డేట్‌తో సిల్వర్ స్క్రీన్‌పై మెగాస్టార్, రావు రమేశ్ కాంబోలో ఎలాంటి సీన్లుండబోతున్నాయని ఆసక్తిగా ఎయిట్ చేస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు.

# నవదీప్ లవ్ మౌళి నుంచి షీఈజ్ రియల్ లిరికల్ వీడియో



తాజాగా ఈ చిత్రం నుంచి షీ ఈజ్ రియల్ అనే లిరికల్ వీడియోను విడుదల చేసింది చిత్రయూనిట్. గోవింద్ వసంత్ స్వరాలు అందించిన ఈ చిత్రానికి అనంత్ శ్రీరామ్ సాహిత్యాన్ని అందించారు. శరత్ సంతోష్, జిబా టామీ ఆలపించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తో పాటు విడుదలైన ద ఏంతమ్ ఆఫ్ లవ్ మౌళి సాంగ్‌కు, హీరో టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలోచాలా డిఫరెంట్‌గా నవదీప్ కనిపించడంతో ఈ సినిమా నవదీప్ 2. అభిమానులంతాఒక ఢిఫరెంట్ కాన్సెప్ట్ తొ వుంటుందని మంచి అంచనాలతో ఈ సినిమా గురించి ఎదురు చూ స్తున్నారు.

సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ ) కొంత విరామం తరువాత హీరోగా, సరికొత్తగా నవదీప్ 2. కనిపించబోతున్న చిత్రం లవ్ మౌళి .విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్ తో కలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్ కి అడ్డాగా మారిన సి స్పేస్ భాధ్యతలు తీసుకుంది. ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ వినూత్నంగా అందరిని ఆకట్టుకుంటున్న సంగతి తెలిసిందే. నేడు విడుదలైన పాటలను చూస్తుంటే వీరి అంచనాలను మరింత పెంచే విధంగా వుంది. ఎందుకుంటే నవదీప్‌ను సరికొత్తగా చూసిన వాళ్లంతా ఈ సినిమాతో ఆయన కొత్త ట్రెండ్ క్రియేట్ చెయ్యబోతున్నాడని అంటున్నారు. నా లైఫ్ లో జరిగిన ప్రేమకథలకు ఫలితమే ఈ సినిమా కథ. నేను పాన్ ఇండియా లెవల్‌లో ప్రేమించేవాడ్ని. ప్రేమ అనే టాపిక్‌లో సో మెనీ వెరియేషన్స్ వున్నాయి. నా స్వీయ అనుభవాలే ఈ సినిమా కథ అన్నారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com